Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA. MADRAS WEDNESDAY 3-5 1944 No 28

చందా వివరాలు

ఆదివారం వారపత్రిక

సంవత్సర చందా	రు 9-12-0	అర్ధసంవత్సరం చందా	రు 5-0-0
దినపత్రిక, ఆదివారంసంచికలో కలిసి—		ఆదివారం సంచికగాక—	
సంవత్సరానికి	రు 36-0-0	సంవత్సరానికి	రు 28-0-0
అర్ధసంవత్సరం	18-8-0	ఆరుమాసాలకు	14-8-0
నెలకు	3-4-0	నెలకు	2-8-0

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

ఫిన్లండు, బల్గేరియాలకు హెచ్చరిక

మిత్రరాజ్యములసహాయానికి సోవియట్ రష్యా కృతజ్ఞత

మార్షల్ స్టాలిన్ ప్రకటన

మాస్కో, మే 2:

జర్మనీతో తెగతెంపులు చేసుకొని, ఫిన్లండు, బల్గేరియాలు, హంగరీ, రుమేనియాలు యుద్ధంలోనుంచి తప్పుకుంటేతప్ప, ఆ దేశములకు వినాశనం తప్పదని నేడు స్టాలిన్ హెచ్చరించెను. కాని ఆ దేశములు జర్మనీతో తెగతెంపులు చేసుకోగలవని తనకు విశ్వాసం లేదని ఆయన ప్రకటించెను. జర్మనీ ఆక్రమణనుండి ఈ దేశాలకు విముక్తిగల్గించే మిత్రబల ప్రయత్నాలకు ఆయా ప్రజలు ఎంతబాగా తోడ్పడితే, అంత మంచిగా వారిని ప్రజాస్వామ్య (మిత్ర) రాజ్యాలు ఆదరించుతవి.

రష్యన్ బలముల పురోగమనాన్ని స్టాలిన్ ఇట్లు వివరించెను: "సోవియట్ సేనావాహిని రష్యాసరిహద్దులు దాటి 250 మైళ్లు అవలవున్నది ఇప్పటికిశత్రుఆక్రమిత రష్యా భూభాగంలో నాల్గిట మూడు వంతులు స్వతంత్రమైనది. నల్లసముద్రం నుంచి బాల్టిక్ సముద్రంవరకు ఈ సోవియట్ రాజ్యా సర్వం తిరిగి రష్యనుల వశం గావలెను. జర్మనీ నేడు దెబ్బతిన్న మృగంవలె వున్నది. దెబ్బతిన్నదిగదాయని, అది ప్రమాదకరం కాకపోదు. అందుచేత మృగాన్ని చెన్నంటి దాని గుహలోనే దానిని నులిమివేయవలెను.

"మన మిత్రరాజ్యాలు యీవరకే మనకు చాల సహాయంచేస్తున్నవి. ఇటలీలో వారు యుద్ధరంగం ఏర్పరచినందువల్ల, జర్మను సైన్యములలో చాల భాగం మన రంగం నుండి అక్కడికి వెళ్లింది. అందేగాక యుద్ధసామగ్రి తయారుకు అవసరమైన చాలవిలువగల ముడిసరకును, ఆయుధములను వారు మనకు సప్లయి చేసినారు. జర్మనీలోని మిలిటరీ లక్ష్యములపై మిత్రరాజ్య వైమానికులు ఒక వరసన విధ్వంసక చర్యలు సాగిస్తూ వస్తున్నారు. ఈ విధంగా జర్మనీ మిలిటరీ శక్తిని విచ్ఛిన్నంచేయడానికి మిత్రరాజ్య ప్రయత్నములు బాగా తోడ్పడినవి.

ప్రజలు: సైన్యం

"రష్యన్ బలములు ఎంత ధైర్య సాహసములతో విజృంభించి నప్పటికీ, రష్యా ప్రజల సంపూర్ణ సహాయమే లేనిపక్షంలో, వాటి ప్రయత్నమంతా నిష్ఫలమయ్యేది. జర్మనులు తీసిన మొదటి ఎదురుబడ్డికే అవి తాళలేక పోయేవి. మొత్తానసైన్యానికి తాము బుణపడకుండా ప్రజలు ప్రవర్తించారు.

"జర్మనీకి ఓటమి తప్పదని దాని ఉపగ్రహ రాజ్యాలగు ఫిన్లండు, బల్గేరియా, రుమేనియాలు గమనించక పోవు. శత్రువులతో తెగతెంపులు చేసుకోవడమే ఈ రాజ్యాలకు శరణ్యమార్గం."

లండను, మే 1:

సోవియట్ రష్యా ఉపవిదేశాంగ మంత్రి నిన్న ప్రకటించిన జెకోస్లోవాకియా ఒడంబడిక పూర్తిపాఠాన్ని రష్యాప్రభుత్వం బ్రిటిషువిదేశాంగ కార్యాలయానికి పంపెనని తెలుస్తున్నది.

రూజ్‌వెల్ట్ పాలసీ: ఒక కటు విమర్శ

వెబ్రాస్కా, (అమెరికా) మే 2:

ప్రెసిడెంటు రూజ్‌వెల్ట్ రాజకీయ క్షేత్రంలో అగ్రగణ్యుడేగాని, అతడికంటె పరిశీలనశక్తిగల పరిపాలకుడు మరొకడుండబోడని నేడు సెనెటర్ బ్రూస్టర్ రిపబ్లికన్ పార్టీసభలో ప్రసంగించెను. అమెరికా జోక్యపరిపాలనలోగల గందరగోళమే విదేశాంగ వ్యవహారశాఖకు వ్యాపించిందని చెప్పి ఆయన ఇట్లనెను:

"విదేశాంగ వ్యవహారం సర్వం చెడగొట్టేశారు. మాస్కోలో కార్డెల్‌హల్ పొందిన విజయానంతరం టెహరాన్‌లో మళ్లీ ఆయన కనుపించలేదు. హాల్‌స్థానే హారీహాప్కిన్స్ సలహాఇవ్వబడ్డారు. పాలిటిక్స్, చర్చిల్ గారలు నిస్పృహజెంది మరలి వెళ్లినారు.

రష్యనులు జిక్ సరిహద్దును దాటిరా?

మాస్కో, మే 1:

జెకోస్లోవాకియా సరిహద్దులను సోవియట్ దళములు దాటినవా? అని ప్రశ్నింపగా రష్యా ఉపవిదేశాంగమంత్రి విషిన్‌స్కీ ఇట్లనెను: "ప్రస్తుతం మాత్రం దాటినని అని చెప్పలేము కాని అతిత్వరలోనే ఏమైనా జరగవచ్చును. జరగదని అనడానికి వీలులేదు.

"అది జరిగినవాడు జెకోస్లోవాకియా స్వాతంత్ర్యమునకు భంగం రాకుండా చూడవలసి వున్నది. విముక్తి చేయబడిన రాజ్యములలో సివిల్, మిలిటరీ అధికారుల చర్యలు నిర్విఘ్నంగా జరిగిపోవలెను."

శత్రువుపై ముప్పేట ముట్టడి

మాస్కో, మే 1:

శత్రువుపై ముప్పేట ముట్టడికి జరపాలని మిత్రరాజ్యములు సన్నాహపడుతున్నట్లు తెలియవచ్చింది. రష్యారంగంలోనుంచి, మధ్యధరా రంగంలోనుంచి, బ్రిటనులోనుంచి మిత్రరాజ్యబలములు శత్రువుపై దెబ్బతీస్తవని అంటున్నారు.

స్టాలిన్లాన్ వైమానిక, జస్సీ ఉత్తరాన జర్మనుల దాడులను రష్యన్ బలములు జయప్రదంగా నిరోధించినవి. రష్యన్ గెరిల్లాదళములు ఒక పెద్దశత్రుకొన్వాయ్ దళాన్ని ధ్వంసం చేసినవి.

మిన్‌స్క్‌పై దూకుడు

వివిధ రంగాలలో సంచలనం కలిగింది వైట్ రష్యాలో ఉత్తరాన బాల్టిక్ రాజ్యాల కభిముఖంగా వుండే ఇడిట్సా రైల్వే స్థావరం పైకి, దక్షిణాన వైట్ రష్యా ప్రధాన నగరమైన మిన్‌స్క్‌పైకి దుముకడానికి సోవియట్ బలములు సన్నాహపడుతున్నవి.

రష్యా దక్షిణరంగంలో అనేక కత్యులలో సంఘర్షణలు చెలరేగినవి. జెకోస్లోవాకియాలోకి ఏక్షణంలోనైనా సోవియట్ దళములు ప్రవేశించగలవు. యూక్రేనులో ఈసారి గోధుమపంట బాగా పండుతున్నదని తెలియవచ్చింది.

చైనాలో శత్రు పురోగమనం

హులాల్‌కనును చుంకింగ్ పతనం

చుంకింగ్, మే 1:

హునాను రాష్ట్రంలో లోయాంగ్ మార్గాన్ని రక్షించే హులాల్ కనుమ శత్రువశమైపోయిందని చైనా అధికారులు ఇవాళ ఒప్పుకున్నారు. ఇక ఈ కనుమలో సన్నాహాలుచేసి లోయాంగ్‌పైకి దూసుకు వస్తారు.

చుంకింగ్‌లో విమానదాడి హెచ్చరిక

చుంకింగ్‌లో ఇవాళ విమానదాడి హెచ్చరిక జరిగిందిగాని విమానాలేవీ పూరుదగ్గరకు రాలేదు.

సామ్రాజ్యదేశాలసభ

లండను, మే 1:

నేడు సామ్రాజ్యదేశాల ప్రధానమంత్రుల సభకు చర్చిల్ అధ్యక్షత వహించెను. చర్చలు రహస్యం కాని అప్పుడప్పుడు వాటి సారాంశం ప్రకటనలలో బయల్పడుతూవుంటుంది. సామ్రాజ్యదేశాలపై బ్రిటను తన అభిప్రాయాలను రద్దుకంటోసం ఈ సమావేశం జరగడంలేదని సభానిర్వాహకముఖ్యుడు ప్రకటించెను.

ఇండియా ప్రతినిధులు ఇద్దరు కాశ్మీర మహారాజు, సర్ ఫిరోజుఖానునూను గారలు సభలో హాజరైవున్నారు.

ఇటలీలో జర్మను విధ్వంసము



8 వ సైనికదళ పురోగమన నిరోధానికి వాస్టారు వాయవ్యంగా కాసలా దార్డినోపు బయట ఉన్న వంతెనను జర్మనులు ధ్వంస మొనర్చిరి. అయినా ఒక దళము ముందుకు పోతూనే ఉన్నది.

కొహిమా గ్రామం శత్రువు చేతుల్లో వుంది

ఫిరంగిబారుకొండ మిత్రులక్రిందేవుంది: మిత్రస్థావరాలు విస్తృతమైనయి

కొహిమారంగం, ఏప్రిలు 30: కొహిమాగ్రామం శత్రువుల చేతుల్లోనే వుందని తెలియటం, కొహిమాలో బ్రిటిషుసేన తనవలయాన్ని విస్తరించుకోవటం, చిటగాంగ్ దక్షిణాన మాయూరాశేణులు దాటిరావాలని శత్రువు గాంచిన యత్నం భగ్నమవటం, ఇంఫాల్ రంగంలో శత్రుప్రతిఘటన తీవ్రతరంగావటం, బిషణ్‌పూర్ రంగంలో శత్రుతిరుగుదాడులు విఫలమవటం, మోగాంగ్ రంగంలో మిత్రుల క్రమపురోగమనం ఇవీ ఇవాళటి యుద్ధవిశేషాలు.

14 వ సేన శిబిరం, ఏప్రిల్ 30:

అ. ప్రె. యుద్ధవిలేఖరి మంకేకర్ ఇల్లా వ్రాస్తున్నాడు: కొహిమాగ్రామం శత్రువుల చేతుల్లోవుంది. ఫిరంగి బారుకొండ మనచేతుల్లోవుంది. కొహిమావుత్తరాన ఏడుమైళ్లదూరానవున్న మెరిమాగ్రామంగూడా శత్రు అధీనంలోనేవుంది. కొహిమావూళ్లో కనిమనకు బంగాళాఖాతజనావాసాల్లో చేరిన శత్రుసేనలను మనం తరుముతూనే వున్నాము. అయితే గత 24 గంటల్లో కొహిమాప్రాంతంలో అంతస్తురంభం ఏమీలేదనే చెప్పాలి. 15 రోజులుగ శత్రుస్థావరాలపై మనఫిరంగులు కొల్పలు సాగిస్తూనే వున్నయి. కొహిమాలో మనస్థావరాలపై ఆకాశమార్గానవచ్చివాడు ఎదుర్కోవటం ఇదే తొలిసారి. కొహిమా ప్రాంతంలోని శత్రుసేనపై ఆఖరుసారి దెబ్బ తియ్యటానికి మనసన్నాహాలన్నీ అయిపోతున్నయి.

మణిపూరరస్తా పశ్చిమాన మిత్రసేనలు ఏకబిగాన్నైనా బయలుదేర సిద్ధంగా వున్నయి. జాక్లాస్ రస్తాన ఫెకెక్ క్రమమిత్రపక్షమవటంతో జుజ్జాలోయకుండా వాడు తోకమడవటానికి ఎస్తులేకుండా చేశాం. ఇంకా వుత్తరాన సిమిన్యూరద్ద బ్రిటిషుసేన వేధిస్తోంది. శత్రు దక్షిణ రక్షణశ్రేణుల భగ్నమొనర్చటానికి మరికొన్ని బ్రిటిషుసేనలు అరుదంచుతున్నవి. కొహిమాలోని బ్రిటిషు సేనను గూడా బలపరిచాం. వైరితన శత్రువు తన ఎత్తులు మార్చాడు. ఇంతదాకారోడ్డుకు అడ్డంవేసి పోతూవుండేవాడు. ఇప్పుడో, చిన్నచిన్న ముఠాలతో వచ్చిపడుతున్నాడు.

అధికార ప్రకటన

కొహిమాలోని బ్రిటిషుసేన తన వలయాన్ని విస్తరించుకొంది. శత్రుసేనాని పట్నంపైనే తనబలాన్నంతా కేంద్రీకరింపజూస్తున్నాడు. ఇక్కడా, డిమాపూరు రోడ్డునా గూడా మనసేన శత్రుసేనపై లంఘించ అయత్తమౌతోంది. శత్రుబలస్థావరాన దుర్గమమైన ప్రాంతాన మిత్రసేనలు సంరంభం సాగిస్తున్నవి.

ఇంఫాల్ రంగాన కంగ్లాటోంబి వుత్తరాన తీవ్రతరమైన శత్రుప్రతిఘటనను తెరుకగొట్టాం. ఉఖ్రుల్ రంగంలో శత్రుముఠా తుక్కు రేగగొట్టాం. బిషణ్‌పూర్ రంగాన శత్రుదెబ్బలు కాచుకున్నాం. రస్తాపై వాడు వేసిన అడ్డును తీసుకున్నాం. కలడాన్ లోయలో బాహాబాహీపోరి శత్రుస్థావరాలను వశపరచుకున్నాం. బుఖిడాంగ్ పరిసరప్రాంతాల్లో చెప్పదగిన మార్పేమీ కనిపించదని అగ్నేయ ఆసియా కమాండు 1 వ తేదీ ప్రకటన తెలుపుతోంది.

అరఖాన్ రంగ పరిశీలకుడొకడు ఇల్లా వ్రాస్తున్నాడు. (చిటగాంగ్ దక్షిణంగా వున్న) మాయూరాశేణులచాటుమాటుగా దాటిరావాలని శత్రువు వేసిన ఎత్తును మన బెలుచిసేనలు చిత్తుచేసినయి. బ్రిటిషు ముఠాలు జొచ్చుకురావాలని చూచాడుగాని చాలా నష్టాలకు గురిఅయ్యాడు. నాగాడాక్ కనుములోవలె రాజుచాడుగాని వానిపాచిక మనం పారనివ్వలేదు. చాలా రోజులు ఇందుకోసం పోరుజరిగింది. ఒక్క బెలుచియుద్ధా అన్నపానాదులులేక అహోరాత్రాలు శత్రువును నిలువరించింది. అవవులకు చిచ్చుపెట్టి మనబెలుచిసేనల నిలవునా కాల్చివేయ యత్నించాడుగాని భంగపడిపోయాడు. క్షతగాత్రులను జేర వెయ్యడంలో ఇద్దరు నాయకులు చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించారు. సురి ఇద్దరు మంటలను లెక్కజేయక శత్రుసంహార కార్యంలో నిమగ్నులై పోయారు. ఇప్పుడీసేనను విస్తార ప్రదేశంనుంచి కొద్ది ప్రదేశానికి తగ్గింపదలచుకొన్నాం.

విజృంభణ – ఉపసంహరణ

బ్రిటిషుసేన నాయకుడు ఫిరంగులకెర అయిపోయినా మనసేనలు అప్రతిహతమైన సాహసముతో పోరినవి. శత్రువు మందుగనులు వేస్తున్నాడు. మనకు నష్టములు రాకుండా చూస్తున్నాడు. మనటాంకు దళాలు పీటనిట్టికి ఎదురెత్తులు వేస్తూనే వున్నయి. ఈ దఫా మన బెలుచి ముఠా కక్షుతోపోయి ముష్టామష్టిపోరి ఒక కొండను పట్టుకుంది. మన నాయకుడు మటకు పోయాడు. నాలుగురోజులు పోయాక శత్రువు బాగా విజృంభించాడు. గాని మన ఫిరంగుల చాటికి నిలవలేక వెనక్కు వెళ్లిపోయాడు.

గాంధీజీ

డాక్టర్ బి. సి. రాయ్ అభిప్రాయం

శనివారం నాడున్నట్లుగా లేదు

రక్తపుపోటు సంతృప్తికరంగా లేదు

బొంబాయి, మే 2:

గాంధీజీ ఆరోగ్యాన్ని సరించి బొంబాయిప్రభుత్వం ఈ విధంగా ప్రకటిస్తున్నది: "నిన్న గాంధీజీని పరీక్షించి, డా॥ బి. సి. రాయ్‌గారు తమపరీక్షాఫలితాన్ని ప్రభుత్వానికి అందజేసినారు. దానినిబట్టి గాంధీజీ దేహస్థితిలో శనివారంనాడు మేజర్ జనరల్ కాండ్‌గారు పరీక్షించినప్పుడు కనుపించిన అభివృద్ధి అతత్వాత అలాగే వుండిపోలేదని తెలుస్తున్నది. గాంధీజీకి మళ్లీ జ్వరం రాలేదు. ఉత్సాహంగానే వున్నారు. కాని రక్తపుపోటు సంతృప్తికరంగా వున్నదని అనడానికి వీలు లేదు. వైద్యనిపుణులు తిరిగి గాంధీజీని పరీక్షచేస్తున్నారు.

రక్తనిపుణుని పరీక్ష

పూనా, మే 2:

డా॥ కే. టి. గజ్జర్‌గారు గాంధిజీని ఈ ఉదయం పరీక్షచేశారు. ఇంకా పరీక్ష చేయడానికి వీరు రక్తాన్ని తీసుకుని వెంటనే "డక్కన్ క్వీన్"లో బొంబాయికి ప్రయాణమై వెళ్ళారు. అ. ప్రె.

డా॥ బి. సి. రాయ్‌గారు, తమపర్యటనానంతరం తిరిగి మహాత్ముని చూడడానికి అనుమతియివ్వవలసిందని ప్రభుత్వాన్ని బహుశా కోరవచ్చునని తెలుస్తున్నది.

పసిఫిక్ రంగంలో జపాన్ వ్యూహం తారుమారైంది

కెరొలైన్, ఫిలిప్పిన్ దీవులలోని శత్రుస్థానాలకు ప్రమాదస్థితి

జర్మన్ న్యూస్ ఏజెన్సీ టోకియో విలేఖరి ప్రకటన

లండను, మే 1:

న్యూగినీలోని మదాంగ్ వేవెక్ పట్టణాలమీద మిత్రదళాలు ఏక కాలములో విజృంభించి దెబ్బతీయటంవల్ల జపానువారి ఉద్దేశ్యాలు తారుమారై పోయాయనియు యీకొత్త దెబ్బవల్ల కెరొలైన్స్, ఫిలిప్పైన్సులలోని శత్రుస్థావరాలకు కూడా ప్రమాదం హెచ్చగలదనియు యిక్కడనుండి మిత్రవిమానాలు సులువుగా మధ్య పసిఫికునందలి శత్రుస్థలాలపై దెబ్బతీయుటకు అనుకూలముగా నుండగలదనియు జర్మను వార్తా సంఘంయొక్క టోకియో విలేఖరి నేడు దెలిపెను.

షౌడిన్ దీవులపై దాడి

న్యూగినీ కోస్తాకు ఆవలగా నుండే షౌడెన్ దీవులపై మిత్రవిమానాలు జరిపిన దాడి ఫలితముగా 18 జపాను విమానాలు నాశమైన వని నూకార్థరు ప్రకటన నేడు దెలిపెను. మిత్రసేనలు హోలెండియాను కొత్తగా ఆక్రమించుకొన్న తర్వాత ఈ ప్రదేశంనుండి శత్రువు కొత్తస్థావరాలపైకి సుళువుగా దెబ్బతీయటానికి యిపుడు వీలగుచున్నది.

పాలస్తీనాకు యూదుల ప్రయాణం

ఇస్తాంబుల్, మే 1:

రుమేనియానుండి ఇక్కడకు వచ్చిన 272 మంది యూదులు నేడు పాలస్తీనాకు ప్రయాణమై వెళ్లుతారు.

ఆస్ట్రేలియా సైనిక విధానము

గార్డన్ బెన్నెటు విమర్శ

సిడ్నీ, మే 1:

సింగపూరు పతనసమయమున మలయాలో ఆస్ట్రేలియన్ ఇంపీరియల్ ఫోర్సు అధిపతిగానుండిన లెఫ్టినెంటు జనరల్ గార్డన్ బెన్నెటు గారు యిప్పుడు పనిలోనుండి విరమించు కొనిరి. 'మన ప్రస్తుత సైనిక విధానములోగల గొప్ప లోటుబాటులను నేను బయటపెట్టవచ్చును' అనిచెప్పుచు ఆయన ఈక్రింది ప్రకటన గావించుచున్నాడు:—

రెండు సంవత్సరములక్రిందట ఆస్ట్రేలియాకు గొప్పవిపత్తు సంభవించిన సమయమున సేనిచ్చటికి వచ్చియుంటిని. జపానువారి పద్ధతుల విషయమై హెచ్చరికచేసి, మన మచ్చట వదలిపెట్టిన ధీరులను రక్షింపతిరిగి వెళ్లు నుద్దేశముతో నేను వచ్చియుంటిని. 'బ్రిస్‌బేన్‌శ్రేణి' సూత్రములోగల లోటుబాటులను సకాలమున నేను తెలుపగలిగితిని. నా సలహా ననుసరించి ఆస్ట్రేలియా బ్రిస్‌బెను పరిసరములలోగాక న్యూగినీలో పోరాడెను. నా సలహా కొద్దిమందికి రుచింపకపోయెను. అంతట నన్ను పర్చిమ ఆస్ట్రేలియాకు పంపివేసిరి. చాల నష్టపడి మలయాలో మనము పొందిన అనుభవమును కార్యరూపమున పెట్టు అవకాశము నాకుసంగకపోయిరి. ఐననుసేను కొన్ని పాఠ్యగ్రంథములను వ్రాసితిని. వాని నుపయోగించి, వాని యందలి సూత్రములను న్యూగినీకి వర్తింపజేసితి. మరల నేను పత్రికలలో వ్యాసములు వ్రాయవచ్చును. వాని వలన మన ప్రస్తుత సైనిక విధానములోగల గొప్ప లోటుబాటులను బయటపెట్టు అవకాశము నాకు కలుగును.

రాయిటరు.

తుంగభద్ర ప్రాజక్టు

మదరాసు, మే 2:

తుంగభద్ర ప్రాజక్టును గూర్చి యీ నెలలో ఉదకమండలమునందు మదరాసు మైసూరు ప్రభుత్వ ప్రతినిధుల సభ జరుగును అ సైనె హైదరాబాదు సంస్థానంతో సంప్రదింపులు జరుగును.

మాచ్‌ఖండు హైడ్రోఎలక్ట్రికు స్కీము గూర్చి ఒరిస్సా ప్రభుత్వంవారితో అదివరకు సభలో గావింపబడిన ఒడంబడిక స్థిరీకరణమునకై మదరాసు ప్రభుత్వంవారు ఎదురుచూస్తున్నారు. ఒరిస్సా మంత్రి యిటీవల కటకంసభలో సూచించిన మరతులకు (అనగా 50% వంతు విద్యుచ్ఛక్తి వారికి తక్కువ ధరకివ్వాలని 20% వంతు శిబ్బంది ఒరిస్సా నివాసులయి యుండాలని) మదరాసు ప్రభుత్వం అంగీకరించెనని, యిచట అధికార వర్గముల వచించగ తెలిసెను.

మాడ్రిడ్, మే 1:

పోప్ సంరక్షణను ప్రపంచ శాంతిస్థాపనను కోరుతూ నేడు యీ పురవీధులలో బహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

బ్రిటన్ అమెరికా వ్యాపారం

యుద్ధానంతరం పోటీచేయ నగత్యం లేదని హాలిఫాక్స్ ప్రభువు నమ్మకం

చార్లెస్‌టన్, వెస్టువర్జీనియా, మే 1:

బ్రిటిషురాయబారి హాలిఫాక్సుప్రభువు నేటిరాత్రి ఇక్కడివాణిజ్య సంఘమునందుపన్యసించుచు బ్రిటన్ గనుక బతికుండాలంటే, వర్తక, నౌకా, ఎగుమతివ్యాపారాల సమస్యలు న్యాయముగా పరిష్కరింపబడవలె నని కోరిరి. యుద్ధానంతరము అమెరికా బ్రిటనులకు వీటివిషయంలో నిజమైన సంఘర్షణ ఉండనవసరంలేదనిరి.

ఎగుమతులను గురించి హాలిఫాక్సు మాట్లాడుతూ యిలా చెప్పెను:—

యుద్ధ అవసరముల ఉత్పత్తి కొరకు మా (బ్రిటన్) ఎగుమతులలోని ముఖ్యమైన వాటిని ఆపివేయాలసి వచ్చింది. మాకు ఉన్నదంతా యుద్ధానికి కావలసి వచ్చినప్పుడు బయటికి పంపించ వేలే తయారు చేయటానికి తగిన మనుష్యులుగాని, వస్తువులుగాని లేవు. మేము మా పెట్టుబడులన్నీ పోయి, మా నౌకాబలం తగ్గిపోయినప్పుడు మాకు యుద్ధానికి పూర్వము చేయుచున్నంత ఎగుమతులైనా ఉండటం చాలా అవసరం. దీనివిూదే మా 48 మిలియన్లలోని ప్రతివ్యక్తి యొక్క జీవితప్రమాణము ఆధారపడి వుంటుంది. మాకు (బ్రిటన్) విలాస జీవిత ప్రమాణాన్ని కోరడంలేదు. బ్రతికి ఉండటానికి మాత్రమే మా విదేశ వాణిజ్య వర్తక నౌకాబలం పునర్నిర్మించుకోవాలని కోరుతున్నాము దీనివల్ల మీ (అమెరికన్) మా (బ్రిటను) దేశముల మధ్య పరస్పర సామరస్యము పెడ నవసరంలేదు. నౌకలన్నా, ఎగుమతి వర్తకమన్నా మా కెంత ముఖ్యమో మీరు గ్రహించాలి. యుద్ధం విపోయి మీపరిశ్రమలు శాంతిపరిస్థితుల కనుకూలముగా ఏర్పడేటప్పుడు అవి ఉత్పత్తిచేసే వస్తువుల ఎగుమతులకు నిరుద్యోగ సమస్య నివారణకు మీకు నౌకలు ఎగుమతులు ఉండటం అవసరం అని మాకు తెలుసు.

ఇంతమట్టుకు ప్రపంచంలో ఎప్పుడూ ఏ దేశమూ ఎరుగని బ్రహ్మాండమైన యుద్ధ నిర్వహణలో యీ రెండు దేశములూ నిమగ్నములై ఉన్నవి. జర్మనులు నార్వే ఉత్తరమునుండి పైరెనీస్‌కు గల కోస్తాను రక్షించుకోవలసి ఉన్నది. మనం ఎక్కడ దెబ్బదీసేదీ వారు ఊహించగలరు. కాని ఎక్కడో దెబ్బతీయగలమని వారికి తెలుసు. వారికి తమరక్షణ శ్రేణులునిర్మించుకొనుటకు కొన్నిమాసములు వ్యవధి ఉండెను. క్రమశిక్షణ పొందిన సైనికులతో వీటిని నింపియుండిరి. మానవప్రతిభకు తోచినవన్నీ వారిరక్షణ ఏర్పాట్లలో ఇమిడి ఉన్నవి. కాబట్టి మన్నిదిగ నీకుండా ఉండటానికి, దిగితే ముందుకు సాగనీకుండా వుండటానికి తీవ్రముగా పోరాడితీరుతారు. మాకు (బ్రిటనుకు) శత్రువులవల్లా చాలాగా శేషనష్టము కలిగినది. యుద్ధము ఐనతరువాత బ్రిటన్‌యొక్క వాణిజ్యనౌకలు 1939 లో కంటె తక్కువగా ఉంటవి. ఐతే, మీకు (అమెరికావారు) మాత్రం వాణిజ్య నౌకాశ్రేణిని నిర్మించి మిత్రరాజ్యములను రక్షించగలిగిరి. అందువల్ల యీ విషయంలో సమస్యనేది ఉండబోదని అనకుంటే — ఉష్ట్రపక్షి మనస్థితి వెల్లడి అవుతుంది. అంతకంటె వాస్తవికపరిస్థితులను గమనించి మిత్రులమైన మనమధ్య సహకారం పరిష్కారం చేసుకో ప్రయత్నించడం మంచిది.

అమెరికా నౌక

వాషింగ్టన్, మే 1:

అమెరికా నౌక మధ్యధరాసముద్రమందు శత్రుచర్యవలన మునిగిపోయెనని ప్రకటింపబడెను. రాయిటరు.

ఎంతనేర్చిన, ఎంతజూచిన, ఎంతవారలైనను! గ్రహచారమును తొలగించుకోలేరు! గనుకనే, మా

నవరత్న

ఉంగరము ధరించినయెడల వారికి నవగ్రహములు మేలును చేయుదురు. పాపగ్రహ దోష, భూత, ప్రేత, పిశాచ, మోహినీ బాధలను తొలగించును! ఆయురారోగ్య అష్టఐశ్వర్యములనిచ్చును. స్త్రీలకు సౌభాగ్య సంతానమిచ్చును. బిడ్డలకు బాలారిష్టదోషమును తొలగించును.

(నవరత్న బంగారపు వుంగరము రూ. 60.)

Proptrs:— జగన్నాథ్స్

ఉమ్మిడి జగన్నాథంశెట్టి అండ్ సన్స్,
మేడపైన-236, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

నోటీసులు

తూర్పుగోదావరిజిల్లాబోర్డు యాజ

మాన్యములో వున్న భోజనపత్రములకు కావలసిన వంటచెరుకు (1944-45 సం॥కు) సప్లయిచేయుటకు 15-5-44 తేదీవరకు టెండరు చేసిన టెండర్లు పిలువబడుచున్నవి. ఇదివరకు టెండరు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారికి గాని జిల్లాబోర్డు ఆఫీసులోగాని లేక వారి క్యాంపులోగాని హాజరువున్న మెంబరువరఖాస్తు దారులయెదుట 16-5-44 తేదీని ఒంటి గంటకు విప్పబడును. టెండరు షెడ్యూలు ఫారములు కావలసినవారు రు. 1/- చెల్లించి జిల్లాబోర్డు ఆఫీసులో పుచ్చుకొనవచ్చును.

(Sd.) B. B SARVARAYADU,
President, Dt. Board (E. G.)
Cocanada.

బెజవాడ డి॥ ము॥ కోర్టులో
O. S. 250/1944

వాది:—కొజ అయోధ్యరామయ్య,
ప్రతివాదులు:—జిల్లా వెంకటేశ్వరరావు వగైరా.

సన్ను బెజవాడ డి॥ ము॥ కోర్టువారు పై నెంబరులో "రాయల్ సిక్స్టర్సు" బెజవాడకు రిసీవరుగా నియమించినారు. పై కంపెనీ వ్యవహారమునకు సంబంధించిన పుస్తకములు మనిఆర్డరులు వగైరాలు యీ క్రింది చిరునామాకు పంపవలెను.

వేములపల్లి మధుసూదనదాసు,
అడ్వొకేటు & రిసీవరు,
గవర్నరుపేట, బెజవాడ.

కావలెను

హైదరాబాదు (డక్కన్)

నారాయణ్‌గూడలోని బాలికల ఉన్నత్తపాఠశాలకు దిగువ తెలిపిన అర్హతలు గల టీచర్లు కావలెను. స్త్రీలయెడల మంచిది. విద్యాభోధన తెలుగులో నుండవలెను.

1. ఒక బి. ఎస్‌సి. బి. యిడి. (మాథమాటిక్సు)
2. ఒక బి. ఎస్‌సి. బి. యిడి. (సైన్సు, లేక కెమిస్ట్రీ)
3. ఒక యింటర్ (లేయింగు (1వ గ్రూపు)
4. ఇద్దరు సెకండరీగ్రేడు టీచర్లు.
5. ఒక డ్రాయింగుటీచరు.
6. ఒక డ్రిలుటీచరు, గరల్‌గైడ్ బ్లూ బర్డు ఆర్గనైజేషన్సు అనుభవము కలిగి యుండవలెను.
7. ఒక కుట్టు, నగిషీకుట్టుపని టీచరు.
8. ఒక కిండర్‌గార్టెన్ టీచరు.

శక్తిసామర్థ్యములు అనుభవము నుబట్టి జీతము యివ్వబడును. వయస్సు, అనుభవము, కావలసిన జీతము తెలియపరచుచు, యోగ్యతాపత్రముల నకళ్లతో 1944 మే 15 వ తేదీలోగా దిగువ అడ్రెసుకు చేరులాగున దరఖాస్తులు పంపుకొనుడు.

ఆనరరీ శెక్రటరీ,
గరల్సు హైస్కూల్, నారాయణ్‌గూడ,
హైదరాబాద్ (డెక్కన్).

బెంగాల్ నాగపూర్ రైల్వే
కంపెనీ, లిమిటెడ్.,
(ఇంగ్లండులో బిలీటాల్పాలేజు రాజధానిగల)

నోటీసు

మెయిలు స్టీమరులలో ప్రయాణము

మెయిల్ స్టీమరులలోని ప్రయాణీకుల బుకింగు విషయములో ఈ స్టీమరులయందు ఖాళీగా నున్న స్థలమునుబట్టి, వాత్తేరుకర్ద బుకింగు నెయ్యలేటు చేయుటకుగాను, 1944 మే 1 వ తేదీనుండి వాత్తేరుపై నున్న స్టేషనులకు మెయిలు స్టీమరులకు విశాఖపట్టణం కౌన్ స్టేషనుకర్ద టిక్కట్లు అమ్ముకుండునట్లు నిశ్చయింపబడినది.

ఈ స్టీమరులలో ఖాళీస్థలము లేదని తెలిసినప్పుడు, మెయిలు స్టీమరులకు వాత్తేరుకర్ద టిక్కట్ల అమ్మకము నిలిపివేయబడును.

ఎ. ఎం. క్లార్కు,
15-4-44. కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సం॥ నకు	2%
4	,, ,,	2¼%
5	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలఅయ్యర్,
శెక్రటరి.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ శు॥ ఏకాదశి
1944 సం॥ మే 3 బుధవారం
బు॥ ఏ పూర్తి పుబ్బ రా 8-37 వర్జ్యం లె 4-34 మొ 6-30 కు.
శు॥ ఏకాదశి మే 4 గురువారం
శు॥ ఏ ఉ 8-11ఉ రా 11-10 వర్జ్యంలేదు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ శు॥ ఏకాదశి
బుధవారము

జిన్నా నియంతృత్వం

"ఒడంబడికపత్రములను చూచి సంకోచించుట కంటె అవివేకముండదు. ఆ పత్రములన్నీ, చించివేస్తే పోయే కాగితపు ముక్కలు" అని పలువత్సరముల క్రిందట ఒక జర్మను రాజనీతిజ్ఞుడు పల్కినపుడు నాగరికప్రపంచమంతా విస్తుబోయింది. కాని, అచిరకాలంలోనే ఆ సిద్ధాంతం ఆచరణలోనికి వచ్చుననీ, మొదటి ప్రపంచ సంగ్రామమున కదియే కారణమగుననీ అపుడు భావించిన వారు చాల తక్కువ. ఐరోపా సంగ్రామానంతరం ఆ సిద్ధాంతాన్ని రూపుమాపితిమని ప్రపంచ జాతులు సంతసించాయి. కాని హిట్లరు మనులోనికి మొదలగు నియంతలు బయలుదేరినతరువాత, మన్నింపబడిన ఒడంబడికలకంటే, అనుకూలమును బట్టి, కాగితపు ముక్కలవలె త్రోసివేయబడిన వాని సంఖ్యయే హెచ్చిపోయినది

ఈ దేశములో ఇతరవిషయములన్నిటియందును హిట్లరు మనులోనీల పద్ధతుల ననుసరించుచున్న జిన్నాగారు ఈ విషయమునగూడ నియంతల ననుసరించినగాని తనకు పరిపూర్ణత సిద్ధించదని తలంచినటు లున్నది. లేనిచో, పంజాబు వ్యవహారములయందు జిన్నాగారవలంబించుచున్న వైఖరికి కారణము కనుపింపదు. పంజాబునందలి మంత్రివర్గపక్షమునందలి ముస్లిము సభ్యులందరును, ఇదివరకే ముస్లిములీగు సభ్యులై, జిన్నాగారి నాయకత్వమును బలపరచుచున్నారు. వారిలకను "యూనియనిస్టు" పక్షమును నిలపి యుంచుకొనుట వలన, అఖిలభారతరాష్ట్ర వ్యవహారాలలో ముస్లిములీగునకు గాని, జిన్నాగారి నాయకత్వమునకు గాని ఎట్టి ప్రతిబంధకమును లేదు. అయినను, రాష్ట్రీయవ్యవహారాలలో గూడ తన నిర్ణయాలనే రాష్ట్రమంతా శిరసా వహించాలనీ తాను నిర్ణయించిన కార్యక్రమమునే సాగించాలనీ అతని వాంఛ. అందుకే యూనియనిస్టుపక్షమును పేరైనను నిలువరాదని జిన్నాగారి పట్టుదల. అందుకుగాను పంజాబునందు, ఎట్టి సాహసకలహములైనను దెచ్చిపెట్టుటకు జిన్నాగారు సంశయించుట లేదు.

కాని మొదటినుండియు జిన్నాగారు, మహమ్మదీయుల నందరి తన ఏలుబడిలోనికి తెచ్చుకొనుటకును, వారందరకు తానే ఏకైక నియంత్రనిలింపుకొనుట కవలంబించుచున్న చర్యల గాంచినచో, ఈ వైఖరి ఏమాత్రము ఆశ్చర్యము గల్గింపదు. ఏడేండ్ల క్రిందట ఎన్నికలు జరిగినపుడు, ముస్లిములీగు పేరైన దలచినవారు లేరు. పంజాబు శాసనసభ కపుడు జరిగిన ఎన్నికలలో ముస్లిములీగు అభ్యర్థి విర్వురకంటె ఎక్కువ విజయమందలేదు, కాని అటుపిమ్మట - హిందువులను మహమ్మదీయులను చీలదీసి పరిపాలించుటకు బ్రిటిషు అధికారవర్గము అనుసరించిన విధానమునలన, జిన్నాగారు తమ మనస్తులలో పలుకుబడిని సాధించుకొనిరి. బ్రిటిషు అధికారవర్గ మొసగిన సహాయమునలన, మొదట సింధునందును, తరువాత బెంగాలునందును, మంత్రివర్గములను తొలగించి, ముస్లిములీగు మంత్రివర్గముల నెలకొల్పుకొనిరి. ఇక, మహమ్మదీయులకు ప్రధాన కేంద్రమగు పంజాబునందు గూడ, ముస్లిములీగు మంత్రివర్గమును నెలకొల్పి తన నియంతృత్వమును పూర్తి యొనర్చుకొనుటకు జిన్నాగారిపుడు తంటాలుపడుచున్నారు.

జిన్నాగారీవిధముగ పంజాబు వ్యవహారములలో ప్రవేశించుచూచుట సరాసికందర్ హయత్ ఖాన్‌గారితో అతడిదివరకు గావించుకొనిన ఒడంబడికకు భంగమని, ప్రధాని మాలిక్ కిజర్ హయత్ ఖాన్‌గారి ఆరోపణ సరియైనదని గాదని యెవరును నుడువజాలరు. మహమ్మదీయ సభ్యులు యూనియనిస్టు పక్షమునను నుండవచ్చునని యు, ఆ పక్షపు కార్యక్రమమున గాని, పనియందు గాని తానేమాత్రము జోక్యము గల్గించుకొననియు జిన్నాగారా యొడంబడిక యందంగీకరించిరి. అది అసలు ఒడంబడికయే కాదనియు, సర్ సికందర్ తనంతట తానొంటరిగ గావించిన ప్రకటన యనియు అందుచే తాను దానికి కట్టుబడియుండ నక్కరలేదనియు జిన్నాగారిపుడు వాదించుట విచిత్రముగ నున్నది. సర్ సికందర్‌గారును, వారి అనంతరము ప్రస్తుత ప్రధానియు, ఇతరులును గూడ దీనిని ఒడంబడికయనియే మొదటి నుండియు పేర్కొనుచుండిరి. అది తెలిసియు జిన్నాగారు ఇంతకాలము దానిని కాదనలేదు. ఇంతకాలము ఆమోదించి యూరకొనిన పిమ్మట ఇపుడు అది ఒడంబడిక గాదనిన జిన్నాగారనినను తార్కికదృష్టిలో గూడ నా వాదము ఏమాత్రము చెల్లదు.

జిన్నాగారి నెరిగినవారెవరు అత డీ వ్యవహారము నింతటితో వదలునని తలంపరు. పంజాబునందు మకాము వేసి అచటి మహమ్మదీయులలో చీలికలు కల్పించి, తన పట్టును నెగ్గించుకొనుట కతడు ప్రయత్నించి తీరును. దీని ఫలితముగ నారాష్ట్రమున వివిధమతస్థులలో తీవ్రమగు అలజడియు, ద్వేషద్వేషములును వ్యాపించుట నిశ్చయము. బ్రిటిషు అధికారవర్గ మిట్టి విద్వేషముల నెంతవరకు సహించునో చూడవలసియున్నది. జిన్నాగారితో ఒడంబడికలును, ఆతని వాగ్దానములును ఎంత నిష్ప్రయోజనమైనవో పంజాబు సంఘటనవలన ప్రతివారికిని బాగుగ వెల్లడియైనది.

బొంబాయి పోర్టుట్రస్టు కార్యదర్శి ప్రకటన

ఆస్తినష్టపడినవారికి పర్మిట్ల ఏర్పాటు

బొంబాయి, మే 1:

బొంబాయి పోర్టుట్రస్టు కార్యదర్శి భారత వాణిజ్యమండలి ప్రతినిధులకు ఇలా తెలియజేశాడు: "యజమానులుగాని, వారి ప్రతినిధులుగాని బొంబాయిడాకులలోని ఆస్తి విషయమై తెలుసుకొనదలచిన వారు డాకుల, రైల్వేల తాత్కాలిక జనరల్ మేనేజర్ కాంగ్లీను పట్టణపు పెళ్లి పర్మిట్లను పొందవచ్చు. పర్మిట్లతో డాకుల వద్దకు వెళ్లడానికి వీలుంటుంది."

సింహళంలో భారత కార్మికుల స్థితి

ద్వీపప్రభుత్వానికి రాజాజీ హితబోధ

హోటన్స్, ఏప్రిల్ 30:

సింహళ భారతకాంగ్రెస్ రెండవనాటి సమావేశంలో శ్రీమాన్ రాజగోపాలాచారిగారు ఇంగ్లీషులో ఉపన్యసిస్తూ, సింహళ ద్వీప అభివృద్ధికి సహాయపడిన భారతీయులకు సింహళప్రభుత్వం ఋణపడివున్నదనే విషయాన్ని మరచిపోకూడదన్నారు. ఇంకా యిలా తెలియజేశారు:—

"భారత కార్మికులు ఈ ద్వీపంలో శాశ్వత నివాసాలు ఏర్పాటుచేసుకోడానికి సింహళద్వీపప్రభుత్వం ఇష్టపడుతున్నట్లయితే ఇందుకు ప్రభుత్వం సహాయపడాలి. భారతీయులు యిక్కడ తోటలలో పని చేస్తారు. ఈ తోటలు భారతకార్మికుల పాలిటికి కారాగారాలు కాకూడదు. కార్మికులకు గృహవసతి - సౌఖ్యప్రదమైన గృహపతి- కలుగజేయండి. సింహళద్వీప ప్రభుత్వం కార్మికుల కష్టనిష్ఠురాలను విచారించి వారికి సహాయపడాలి. వారి హక్కులను కాపాడాలి. బ్రిటిషువారైనప్పటికీ, సింహళీయులైనప్పటికీ, భారతీయులైనప్పటికీ, నల్లవారైనా, గోధుమరంగువారైనా ఎస్టేటు యజమానులు కార్మికుల క్షేమం పట్ల శ్రద్ధవహించేటట్లుగా ప్రభుత్వంవారిని బలవంతపెట్టాలి. ఆధునిక సంగరికతకు అనుగుణమైన జీవన పరిస్థితులను కార్మికులకు ఏర్పాటుచేయాలి. కార్మికుల పరిస్థితిని చక్కబెట్టడానికి ఎంతైనా అవకాశం వున్నది. వైద్యసౌకర్యం మొదలైనవాటిని అందజేయడంలో సింహళప్రభుత్వం కించిదైనా ఇబ్బంది కలిగినట్లయితే, ఈ విషయంలో భారత నాయకులు పూర్తిగా సహాయపడగలరు."

నేటాలు భారతీయులు

ఉద్యోగపు బిల్లు విషయమై రాయబారాలు

కేప్‌టౌను, మే 1:

ఉద్యోగపు బిల్లులో సైనికులకు యుద్ధ పనులలో పనిచేయుచున్నవారికి ఏర్పరచిన నిబంధనలు విషయమై నేటాలు భారత కాంగ్రెసు పక్షమున ఒక రాయబారము కార్మిక కార్యదర్శిని చూచెను. కార్మిక మంత్రికి యీబిల్లుద్వారా వచ్చే అధికారములు నేటాలు భారతీయులకు హానికరముగా నుండవచ్చునని వీరు తెలిపిరి. వాలంటీర్లు ఉద్యోగబోర్డులో భారతీయులకు ప్రాతినిధ్యమునిచ్చి, వలంటీరు కమిటీ నొకదానిని ఏర్పాటుచేయవలయు ననిరి.

రాయిటర్

ఆర్థిక సభ్యుడు

న్యూఢిల్లీ, మే 1:

ఇండియాప్రభుత్వ ఆర్థిక శాఖాసభ్యుడు సర్ జెరిమా రెయిస్మన్ పెలవు పెట్టి స్పెషల్ డ్యూటిమీద త్వరలో ఇంగ్లండుకు ప్రయాణమై వెళ్లుతాడు. ఆయన స్థానంలో తాత్కాలికంగా పని చేయడానికి గవర్నర్ జనరల్‌గారు సి. ఇ. జోన్స్‌ను నియమించారు.

నూలు కమిషనర్ కొత్త ప్రకటన

న్యూఢిల్లీ, మే 1:

1943 అక్టోబరు, నవంబరునెలల్లో బ్లాక్‌చేసి వుంచిన నూలును, నూలుసడ్డను 1944 జూను 30 వ తేదీలోగల కడ్పు కుండా వుంచవలసిందని టెక్సుటైల్ కమిషనరు వివిధ వ్యాపారస్థులకు, వ్యాపారస్థుల ప్రతినిధులకు తెలియజేస్తున్నాడు.

జమ్నాదాసు మెహతా

ఫిలాడెల్ఫియా, ఏప్రిల్ 30.

ఇక్కడి మహాసభ విషయములను తెలియజేస్తూ, భారత కార్మికుల నుద్దేశించి జమ్నాదాస్ మెహతాగారు రేడియోలో ప్రసంగిస్తారు.

మెహతాలో ప్రాతినిధ్యమే ఖాయం!

ఫిలాడెల్ఫియా, మే 1:

ఇండియా ప్రతినిధుల విషయమై అఖిల భారత ట్రేడ్ యూనియను కాంగ్రెసు అధ్యక్షుడు 'క్రిప్స్‌లో కమిటీ' అంగీకరించలేదు.

అగ్నిప్రమాదంలో 14 పోలీసుల మరణం

బొంబాయి, మే 2:

శుక్రవారం (ఏప్రిలు 14)నాడు ప్రేలుడువలన కలిగిన అగ్నిప్రమాదంలో ఒక పోలీసు ఆఫీసరు, 14 మంది పోలీసు జవానులు మరణించారని పోలీసు కమీషనరు తెలియజేస్తున్నాడు. ఇంకా చాలమంది ఆఫీసర్లకు, పోలీసులకు గాయాలైనవని ఆయన ప్రకటించెను.

అంతర్జాతీయ ఆర్థిక యేర్పాట్లు

భారతదేశాభివృద్ధికి నిరోధం కలిగింపరాదు

బెంగాల్ ఆర్థికసభలో
ఎన్. ఆర్. సర్కారు ఉపన్యాసం

కలకత్తా, మే 1:

ఇండియాప్రభుత్వ మాజీ ఆర్థికసభ్యుడగు ఎన్. ఆర్. సర్కారుగారు నేడు బెంగాలు ఆర్థికమహాసభను ప్రారంభించుచు యిట్లు చెప్పిరి:—

అరువు, కవులు భావమును యుద్ధానంతరము మానవజీవితమునందలి అనేక వ్యవహారములకు ప్రయోజకకరముగా పరిణమింపజేయు నవకాశ మెంతేని కలదు. యుద్ధానంతరము లాభనష్టములను చూపు తుది పట్టిక నెట్లు తయారుచేయుదురు? ఏమైన మినహాయింపులు చూపెదరా? అను విషయముపై అరువు కవులు విధానము చాలవర కొకాకారపడి యుండును. ఈ అరువు, కవులు విషయమై ఈ దేశములో ఒక భ్రమ యేర్పడియున్నది. దాని ద్వారా మనపెట్టుబడి ధనము, మనదేశమే మరియొక దేశమునకు తాకట్టుపెట్టబడినదని చాలమంది తరుచుగా చెప్పుచున్నారు. దీనిలో సత్యమేమియు లేదు. కాని అరువుకవులు విభానము క్రింద భారతదేశముపై యెంతభారం మోపబడును, అది న్యాయమని యెంచవచ్చునా అను విషయమును పరీక్షింపవలసియున్నది. ప్రస్తుతమునకు సంబంధించినంతవరకు ఈ అరువుకవులు భానము పరస్పర సహకారభావమును పెంపొందించునదని యెంచవచ్చును.

అంతర్జాతీయ ద్రవ్య చలామణి విధానము

యుద్ధానంతర అంతర్జాతీయ ద్రవ్య చలామణి విషయమై ఒక్కమాట చెప్పదగియున్నది. అమెరికను, బ్రిటిషు ప్రభుత్వములు సమష్టిగా చేసిన ప్రకటనయందలి సిద్ధాంతములను సోవియటు రష్యాగూడ అంగీకరించెనని తెలియుటచే ఇతర దేశములు గూడ ప్రాతిబ్రిటిషు, అమెరికను స్కీములలో కంటె ప్రస్తుత స్కీములలో ఆక్షేపింపదగినది చాల తక్కువగా నున్నట్లు తలచునని ఊహించుట అసమంజసము కాదు. భారతదేశమునకు యుద్ధ సమయములో చాల విదేశ చలామణి ద్రవ్యము పేరుకొనుటచే తమకు అనుకూలముగా నున్న ఈ నిలువలు తగ్గిపోవు పరిస్థితిగాని, పరిస్థితులు ప్రతికూలముగా పరిణమించు స్థితిగాని భారతదేశ మెదుర్కొనవలసిన అవసరముండదు. అంతర్జాతీయ ఆర్థిక రంగములో భారతదేశము యితరుల అనుగ్రహమునకై చేతులు కట్టుకొని నిలువవలసిన అవసరముండదు.

బ్రిటనుతో ఒడంబడిక

తాత్కాలిక సమయములో స్టర్లింగు ప్రాంత యేర్పాట్లను కదలింపరు గనుక ఈ స్టర్లింగు నిలువల క్రమ వినియోగమునకై భారతదేశము సరాసరి బ్రిటనుతో రాయబారములు ప్రారంభింపవలసియుండును. బ్రిటనుతో చేసికొను ఏ ఒడంబడికలో సైనను, తనకున్న స్టర్లింగు నిలువలను, దేశాభివృద్ధి కవసరమైనంత శీఘ్రముగా దేశాభివృద్ధి కవసరమగు పద్ధతుల ద్వారా భారతదేశము వినియోగించుకొనగలిగియుండ వలెననుట స్పష్టము. ఇతర దేశముల ఆర్థికావసరముల పట్ల భారతదేశము ఉదాసీనభావము వహింపరాదు కాని ముందు జరుగు అంతర్జాతీయ ఆర్థిక యేర్పాట్లలో భారతదేశ ఆర్థికాభివృద్ధికి అక్రమమగు నిరోధము కలిగించు యేర్పాటేమియు నుండరాదు. భారతదేశ ఆర్థిక స్వాతంత్ర్యమునకుగూడ యెట్టి నిరోధము నుండరాదు. ఈసమస్యలను యిదివరలో మనము కేవలము జాతీయ దృష్టితోను బ్రిటను భారతదేశ సంబంధముల దృష్టితోను విచారించుచుంటిమి ఇకమీదట వానిని స్థిరమైన అంతర్జాతీయ వ్యవస్థ నెలకొల్పు దృష్టితో వానిని విచారింపవలెను.

భారత పారిశ్రామికుల ప్లాను

భారతపారిశ్రామికులు ప్లానులో చాల క్లిష్టమైనదియు, విపరీత కలిగించునదియును ఒక విషయము కలదు. అది ప్రభుత్వము చేయదగినపనులను ప్రవేటు పారిశ్రామికులు చేయు పనులను నిర్ణయించు విషయమై యున్నది. దీనిని గురించి మనము విచారించు టవసరము. ఈ ప్లాను పెద్దవ్యాపారస్థులకు, పారిశ్రామికులకు చాల అనుకూలముగా నున్నదనియు, స్థవ సాయకుల పెరుక్కయు, సామాన్యుల తొక్కయు, సేయుము పరిణమింపబడవలసినదనియు కొందరు చెప్పుచున్నారు. వారిపై యిట్టి ఆరోపణచేయుట న్యాయముకాదు. కాని మనదేశ ఆర్థిక జీవనము నందు పాల్గొను అన్ని ముఖ్యవర్గములవారికి న్యాయము కలిగించువిధమున విభిన్న స్కీముల విశదములను మనము తరుచుచేయుటవసరము"

భారతదేశ ఆర్థికసమస్యలను జాగ్రత్తగా విచారించుటకు కొత్తదైనా సంస్థ యుండవలెనని ఉపన్యాస ప్రారంభమున సర్కారుగారు చెప్పిరి.

(4-వ పేజీ చూడుడు)

మిలిటరీ బండ్లు కొన్ని మార్గాలందే పోవాలి

ప్రభుత్వానికి కార్పొరేషను విన్నపం

మదరాసు, మే 2:

మదరాసు నగరంలో మిలిటరీ లారీల వలన ప్రమాదాలెక్కువై, పోర్టుట్రస్టు జనరలంతటి పెద్ద ఉద్యోగినోటు మరణించినందున యికముందు మిలిటరీ లారీలను కొన్ని వీధులలోనే పోనిచ్చి ఇతర వీధులలో తిరుగకుండ చేయవలని ప్రభుత్వంవారిని కోరుచు మదరాసు కార్పొరేషనుసభలో ఏకగ్రీవంగా తీర్మానించబడెను. అని తిరిగే వీధులలోనైనా స్పీడుతగ్గించాలని సూచింపబడెను.

మేయరు డా॥ నియంతుల్లాగారు ముందుగ మాట్లాడుచు యిటీవల ప్రమాదాలక్కువయినవనియు, మిలిటరీ డ్రైవరులు చాల అశ్రద్ధగ నడుపుచున్నారనియు, కనుక యికముందైన యీ ప్రమాదాలు తగ్గించుటకు తగు శ్రద్ధ వహించాలనియు తెలిపిరి. దామోదరం నాయుడుగారు తీర్మానం ప్రతిపాదించిరి. అబ్దులు హమీదు ఖానుగారు అవసరమయితే గవర్నరుని దర్శించి విన్నవించాలనిరి.

ఇల్లాంటి ప్రమాదాలు ఎన్నో జరుగుచున్నాయి. యిపుడు పెద్ద ఉద్యోగి చనిపోయినందున ఎల్లరిదృష్టి ఆకర్షింపబడినది. యిపుడైనా తగు చర్య తీసుకోవాలని వి. చక్రయ్యశెట్టిగారనిరి.

గద్దె రంగయ్యనాయుడుగారు, యీ వూరులోనే గాదు దేశమంతటా యీ మిలిటరీ లారీలు ముప్పుగనే యున్నవనియు, ఢిల్లీనగరంలోనే ఒక పెద్ద ఉద్యోగి ఇట్టి ప్రమాదంలో చనిపోవుట తాను గాంచితి ననియు చెప్పిరి.

ఇట్టి ప్రమాదాలు యుద్ధసమయాలందే కాక శాంతి సమయాల్లోగూడ ఇంగ్లండులో జరుగుతూ వుంటాయని తియ్యబ్బాల్డుగారనిరి. చంగల్వరాయనాయుడు, ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు గార్లుగూడ మాట్లాడిన పిమ్మట తీర్మానమంగీకరించబడెను.

మదరాసు కేరళ సమాజంవారు పాఠశాల అటస్థలం యేర్పాటు చేసుకొనుటకు ఎమ్మార్కులో నొకస్థలం విడచిపెట్టుటకు తీర్మానించబడెను. ఈ పూరులో కార్పొరేషనువారు ఏ పాఠశాలయందు గూడ మళయాళం బోధించుటలేదు కనుక కేరళ సమాజంవారు తామొక స్వంతస్కూలు స్థాపించుకొనదలచి, యీ స్థలమడిగిరి.

నగరాభివృద్ధి ట్రస్టుచట్టం

తరువాత ప్రభుత్వంవారు ప్రకటించిన సిటీ ఇంప్రూవుమెంటు ట్రస్టు బిల్లుపై చర్చ జరిగెను. ఈ బిల్లు ఏమీ బాగులేదు కనుక, పూర్తిగ మార్చివేయాలనియు, ట్రస్టు అధ్యక్షునకు 1 లక్ష రూపాయలు ఖర్చు చేయు వరకు అధికారం వుండాలనియు, తెలిపిరి. చక్రయ్యశెట్టిగారు కూడ చట్టం బాగులేదు అంగీకరింపరాదనిరి.

దామోదరం నాయుడుగారు యీ బిల్లును గూర్చి విచారించి వారంరోజులలో సవరణలు సూచించుటకు 17 గురు సభ్యుల పేర్లను ఉపసంఘంగా సూచించుచు ఒక తీర్మానం ప్రతిపాదించిరి. దానిపై కొంత చర్చ జరిగిన పిమ్మట తీర్మాన మంగీకరించబడెను.

ఇనుపరేకు మిల్లులు

మూసివేతురు

లాభకరంగా లేనివిమాత్రం

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, మే 1:

వ్యవసాయం అభివృద్ధి చేసుట పరిశ్రమలకు నెండిన యుద్ధానంతర కార్యక్రమ ఉపసంఘం జూలులో సమావేశమగును. ఇండియాలో కొన్ని ఇనపరేకులు తయారుచేయు మిల్లులు లాభకరంగా లేనందున మూసివేయుటగూర్చి ఆసభలో యోచింతురు. ఆ మిల్లులకు ప్రాత యిరుకుబొగ్గు తీసుకపోవుటకును, వాటినుండి తయారైన రేకులు యితరరాష్ట్రపు మోటుకపోవుటకు రవాణా సౌకర్యాలు లేనందున, లాభకరంగా లేనివిమాత్రం తాత్కాలికంగా మూసివేయాలని ప్రభుత్వం నాయకులంటిరి. ఈ విషయమున తగినిర్ణయం చేయుటలోపున 28 వ తేదీన ప్రభుత్వ ప్రతినిధులు యీ పరిశ్రమ ప్రతినిధులతో కలకత్తాలో సంప్రదించి, ఏ మిల్లులు నిలిపేటూలో, అందుకొ మిల్లు యజమానులకు ఎంత నష్టపరిహార మివ్వాలో నిర్ణయించిరి. ఆ సభా నిర్ణయముల కొరకై ప్రభుత్వం వేచియున్నది. దాని ననుసరించి కొన్ని మిల్లులు ఏడాదివరకు నిలిపివేయబడును.

"ఆంధ్ర మహిళ"

మదరాసు, మే 2:

ఆంధ్ర మహిళా సభవారిచే ప్రచురింపబడు "ఆంధ్ర మహిళ" పక్షపత్రిక ప్రథమ సంచిక మే నెల 16 వ తేదీన వెలువడునని సి. దుర్గాబాయిగారు వ్రాయుచున్నారు.

ఇటలీలో పహరాదళాల సంచలనం

జపోలి, లెగ్‌హారన్ రేవులపై దాడులు

ఇటలీ, మే 1:

ఇటలీలో పహరాదళాల సంచలనం ఎక్కువగా నుండెను. ఉభయపక్షముల నుండి కొద్దిపిరంగికాల్పులుకూడా జరిగెను.

వారాంతములో రాసినోయందు జర్మనీ ఫిరంగులమోత విశేషముగా ప్రతిధ్వనించుచుండెను. పట్టణము దక్షిణముగా మన పహరాజట్లు శత్రువులో తలపడకుండా ఎవరికీ చెందని ప్రదేశంలోకి వెళ్లి గస్తీ చూచి వచ్చెను.

సాంటాఎలియాను ఉత్తరంగా జర్మనులు ఒక చిన్న మిత్రస్థావరముపై దెబ్బ తీసిరి. కాని మనసేనలు వారిని తిరుగగొట్టెను. ఓర్సోగ్నాకు ఉత్తరమున జర్మనుపైన్యాలను మనవారు ఫిరంగి దెబ్బలకు గురియగునట్లు చేసిరి. ఒస్టోనాకు పైరుతి, దక్షిణభాగాలలో క్రెబియో యీశాన్యభాగమున, అరీలీప్రాంతమునకు శ్రేణులపై శత్రువు ఫిరంగికాల్పులు కొద్దిగా సాగుచుండెను. మన పహరాదళ మొకటి క్రెబియోకు ఉత్తరమున శత్రువులో డీకొని ఎట్టి నష్టం పొందకుండా ఉపసంహరించుకొనెను.

మిత్రసేనలు ఏకొద్ది చిన్న దాడులు జరిపినవి. జర్మనులు అతిసిద్ధంగా నుండి వాటిని ప్రతిఘటిస్తున్న విషయం చూస్తే కాసెల్రింగసేనాని మిత్రసేనల ప్రతిదర్యను ఎంత జాగరూకతతో గమనిస్తున్న సంగతీ విదితమగుచున్నది.

అంజియోసముద్రాగ్రమున మిత్రసేనలు లిట్టొరియోకు వైరుతిగా శత్రువు ఆక్రమించుకొనియుండిన కొన్ని యిండ్లను ధ్వంసంచేసెను.

ఇటలీలోని మిత్రవిమానాలు మిలాన్, కాప్టెక్ మెగియోర్, అలెస్సాండ్రియా యందలి రైల్వేయార్డులను, లెగ్‌హారన్ ఎమిలియాలోని శత్రువైమానిక ఫాక్టరీలను జినోవ, లెగ్‌హారన్ రేవులను, బాంబు చేసినవి. 13 శత్రువిమానాలును, 5 మిత్రవిమానాలును నష్టమైనవి. రాయిటర్.

హైదరాబాదులో ధాన్యం ధర పెంచుట

బ్రిటిషు రాష్ట్రాలతో సరిగ నుండుటకు

హైదరాబాదు, మే 1:

చేరువనున్న బ్రిటిషు రాష్ట్రాలతో సరిసమానంగా నుండుటకును ఉత్పత్తిదారులకు సరసమగు ధర లభించుటకును నైజాం ప్రభుత్వంవారు తమ సంస్థానంలో ధర పెంచినట్లు ప్రకటించిరి. ఇందువలన దాచికోడం, దొంగవ్యాపారాలు పోవునని యు పంటలు బాగానే యున్నవనియు అధికారులు ప్రకటించిరి. అ. ప్రె.

వ్యాపారతగాదాల వివరాలు

కేంద్రప్రభుత్వ ఆలోచన

కలకత్తా, మే 1:

వ్యాపారతగాదాల విషయంలో వివరాలను సేకరించే విధానాన్ని మార్చవానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది. అంతర్జాతీయ కార్మికసంస్థ నిర్ణయించిన పద్ధతులనే సాధ్యమైనంతవరకు అవలంబించడానికి ప్రభుత్వం యోచిస్తున్నది.

మరల కాగితంకరువా?

బొంబాయిలో కొంత కాలిపోయింది

ఢిల్లీ, మే 1:

పత్రికల కాగితం సలహాసంఘం ప్రత్యేక అత్యవసరసభ 10 వ తేదీన జరుగును. హైదరాబాదుగారు అధ్యక్షత వహింతురు. యీ సభలో బొంబాయి అగ్నిప్రమాదంవలన పత్రికల కాగితం కొంత కాలిపోయియుండుటచే, ఉన్న సరకు చాలుకోలేదో చర్చింపబడును. కాని యిపుడు దేశంలో ఉన్న సరకు లెక్కవేసినచో, యిటీవల పత్రికలు వారానికి నాల్గు ఎక్కువ పేజీలు వేసుకోవచ్చునని యిచ్చిన సౌకర్యం తొలగింప నవసరముండదని తెలిసినవారు చెప్పుచున్నారు. స్వ. వి.

'మనకేం భయం లేదు'

కటక్, ఏప్రిల్ 29:

ఒరిస్సాప్రధాని పట్టాభిమిశ్రా మహారాజాగారు ఒరియా ప్రజాసంఘ 34 వ వార్షిక సమావేశంలో ఇలా చెప్పారు: ఈశాన్య దళమంది శత్రువు మనపైకి వస్తాడనే భయం వుండనవసరంలేదు. మనకు విమానబలం వైశాల్యబలం అత్యధికంగావుంది. పరిస్థితులనుబట్టి శత్రువును తరిమటానికి కొంత కాలం పడుతుంది. ప్రదేశం దుర్గమమైనది కాబట్టి అమాత్రం వ్యవధి మనకు వుండి తీరాలి.

వీరభోగ వసంతరాయుడు

(దిగవల్లి వేంకటశివరావుగారు)

కలియుగం అంతమవుతుందనీ కృతయుగం ప్రారంభమవుతుందనీ యుగపురుషుడొకడు పుట్టి ప్రపంచాన్ని ఉద్ధరిస్తాడనీ చెప్పే పోతులూరి వీరబ్రహ్మంగారి వాక్యాలను ఇప్పటికీ తత్వాలలోనే వారి నోటంట వింటూ వుంటాము.

చెప్పలేదంటనకపొయ్యేరు, నడులూరనుచుని
చేరిమ్రొక్కి తె బ్రదుకనేర్పేరు॥ చె॥

చెప్పలేదం టనకపొయ్యేరు, తప్పనకనో
సురుని వాక్యము, తప్పుత్రోవ పోవు
వారల నప్పనించి మింగు వస్తువు॥ చె॥

ముప్పెతనమున మోసపొయ్యేరు, అదిగాక
కొందరు గొప్పతనమున గోసమాడేరు,
ఇప్పుడప్పు డనగరాను యెప్పుడో యే
వేళనో మరి నుప్పు నుప్పని జాటి
పోయెడు గుడ్డిపురుషులు దోరపడుదురు॥

తాను తప్పులు తలనకున్నారు, తార్కాణ
మైతే యెక్కువతో దెలియనేర్తురు,
జోకతోడుత తల్లిపిల్లలు జోడుబాసి
యడవులందు, కాకిశోకముచేసి ప్రజలు
కాయగసురులు నమిలి చస్తురు॥ చె॥

కేక వేసియు ప్రాణమిడి చేరు, రాకానియా
కలు కాకబట్టి కలువరించేరు, ఆకాశ
ము మెత్రనాను ఆరుమతములు ఒక్క
టాను, లోకమందున జనులు అందరు
నీరు నిప్పుల మునిగిపోదురు॥ చె॥

అనలు విడిని పొగలదారేను, అదిగాక
పట్ట పగలు చుక్కలు చూచి భ్రమ
సేరు భువులు భువులు భువులు మీటను
పుట్టియేగిన నిమ్మటను, దనులు పడుదు
ప్రజలుచాలా దిక్కులేని పక్షులాదురు॥

సాతకూలు సనలు గలపేరు, పుణ్యాత్ము
లైన సాదకూలు సంరసించేరు, భూమి
మీద, భూముభాగులు పుట్టి పెరిగిన
పిమ్మటాను, రామరామ యననివారలు
రాలిపోదురు తెలిసికొండి॥ చె॥

ఏమియేమో యెరుగకున్నారు, ఎం దెందు
జూచిన యమునిపురికే నడువమంచూరు
భూతలంబున నిట్టి వింతలు పుట్టి యణ
గిన పిమ్మటను, నీతిశృతయుగ ధర్మ
మప్పుడు నిజము నీకడమీద తెలి
యును॥ చె॥

మంచు వెనుకను గానకున్నారు, మూర్ఖులై
భువిలో ముందుగతియు నెరుగకున్నా
రు, కందువతో పిన్న పెద్దల కన్ను
గానక సర్వములచే మందమేళము
లాడువారిని బందు బందుగ గోతు
రక్కడ॥ చె॥

కీడులయినను కూడదంటురు, ఒనగూడి
నప్పుడు ఏడజూచిన వాడుకొంటురు,
వేడుకతో పోతులూరి వీరభోగవసంత
రాయలు యేడుదీవులు ఏకచక్రము
నేలును బ్రహ్మాండమంతయు॥ చె॥

ఇలాంటి అభిప్రాయాలు అన్నిదేశాల లోను అన్నిమతాల వారిలోనూ అనేక కాలాలలో వ్యాపించివున్నట్లు దాఖలా లున్నవి. ఇవేవల 19.3 వ సంవత్సరము ఆగిస్టు 1 వ తేదీతో కలియుగం అంతమై కృతయుగము ప్రారంభమవనే జోస్యం చెప్పుతూ ప్రకటింపబడిన చేతావని అనే గ్రంథంలో కీటి వివరాలువున్నవి.

దక్షిణహిందూదేశచరిత్రలో తిరుమల నాయకుడని ప్రసిద్ధికెందిన మధుర జనూన్య రాజశ్రీ తిరుమల కాంతి నాయని అయ్యలు గారు, మధుర రాజ్యాన్ని పరిపాలిస్తూ వుండగా 1658 లో ఇలాంటి వదంతులు బైలుదేరి దేశమంతా అట్టుడికినట్లు వుండి పోయిందని మధురమండలచరిత్రము రచించిన నెల్సన్ గారు 1868 లో వ్రాశారు. ఇలాంటి వదంతులు బైలుదేరడమే తడవుగా ఇవి దేశంలో వ్యాపిస్తవి. విద్యాగంధము లేని సామాన్య జనులేగాక విద్యావంతులుకూడా ఈ వదంతులను విశ్వసించి అలజడికెందుతూవుంటారు.

బ్రహ్మంగారి తత్వాలు పాడుతూ గ్రామాల వెంట అడుక్కుంటూ తిరిగే బిచ్చగాళ్లు మనదేశంలో ఇప్పటికీ కనబడుతూవుంటారు. కొన్నిరోజులలో ఉత్తరాదినుంచి దేవాంశసంభూతుడైన రాజకుమారుడొకడు వస్తాడనిన్నీ ప్రస్తుతము అయిదుజరుగుతూ వున్న రాజకీయ సాంఘిక మతవ్యవస్థలన్నింటినీ అతడు తారుమారు చేస్తాడనిన్నీ అంతట పాడిపంటలతో కులుతూనుతూ శాంతిసౌఖ్యములు కలిగియుండే కృతయుగము ప్రారంభమవుతుందనిన్నీ జోస్యాలు చెపుతూ వుండే తత్వాలను పాడుతూ అప్పట్లో చాలామంది బిచ్చగాళ్ళు 1653 లో మధురా మండలంలోని గ్రామాలవెంట తిరగడం ప్రారంభించారు. ఈ పాటలలో సూచించబడిన జోస్యాన్ని చాలామంది నిజమని నమ్మడం ప్రారంభమైంది. ఆ కృతయుగం ఎప్పుడు వస్తుందా అని నోళ్లు తెరుచుకుని యెదురు చూస్తున్నారు. ఎవరైనా ఇది పుక్కిటి పురాణమని అనడానికి సాహసిస్తే వంటనే వలురు పెద్దమనుష్యులు ఆగాటున్నవాళ్లను మందలించి ఇలాంటి విషయాలలో కాదనడం అపచారమని వారించేవారు. దేశమంతటా తిరుగుతూ వుండే సన్యాసులు గోసాయిలు బైరాగులు ఈ నమ్మకాలను త్వరలోనే దేశంలో ప్రచారం చేశారు. కొందరు నేర్పరులైన మోసగాండ్రు అమాయకులను వంచించిరాబోయే మహాపురుషునికోసమని చందాలు కూడా వసూలు చెయ్యడం ప్రారంభించారు. అంతట యుగపురుషుడు కాబోయే శిశువున్నూ అతని తల్లిన్నీ ఉత్తరాదినుంచి బైలుదేరి మధురా నగరానికి వస్తున్నారనిన్నీ వెనుకటూరు చెరుకున్నారనిన్నీ ఒక వార్త పుట్టింది. ఆ మహానుభావుణ్ని దర్శించి తరించడం ఎప్పుడెప్పుడని ప్రజలు పట్టలేక తల్లడిల్లిపోతున్నారు. ఈ అవతారపురుషునికి తప్పకుండా తామంతా కప్పాలు చెల్లిస్తామని మధురానగరం చుట్టుపట్ల పాళెగార్లందరూ సప్రమాణంగా చెప్పారు. కాని ఆ మహాపురుషుడు రావడంమాత్రం ఎప్పటికప్పుడు వెనక్కిపోతూవుంది. ఈ వదంతులు వ్యాపింపజేస్తూవున్నవారు కొందరు గూడుపుఠాణీ చేసి ఒకస్త్రీని శిశువుకు బెనుకూరులో మస్తాబుచేసియుంచి వారిని దర్శించడానికి కొందరిని పంపించారు. కొందరు పోతూవుండడంచూసి ప్రజలలో వేలం వెర్రి పుట్టింది. ఆ సార్వభౌముణ్ని చూడడానికి తండోప తండాలుగా ప్రజలు వెనుకూరికి పోవడానికి సయత్నమైనారు. ఆ సమయంలో బెంగళూరు ప్రాంతాలను పరిపాలించే మహమ్మదీయ నీ మూఢప్రజల దగ్గర నుంచి పన్నీలు వసూలుచేసి వారిదగ్గరనున్న సొమ్మును తీసుకొని కొందరిని వధించి తక్కినవారిని పెక్కిపొమ్మని నిరోధించారు.

ఇంత జరిగినా ఈ వేలం వెర్రి పూర్తిగా తగ్గలేదు. అవతార మూర్తియైన శిశువు తాత్కాలికంగా పరమపదించినా మళ్లీ పునర్జీవం జెంది త్వరలోనే అనుకున్న మహాత్కార్యాలన్నీ సాధిస్తాడని కొందరు నేర్పరులు ప్రచారంచేస్తూ మధురానగర వాసులను నమ్మించి వారివల్ల అనేక విధాలుగా సొమ్ము కాజెయ్యడం ప్రారంభించారు. అప్పట్లో ఆ ప్రాంతాలలోనుండే పాశ్చాత్యుడొకడు ఈ సంగతులనుగురించి ఒక ఉత్తరంలో వర్ణించాడు. అయితే వస్తాడనుకొన్న అవతార పురుషుడిపేరు మాత్రం ఆ వుత్తరంలో పుదాహరించలేదు. ఎప్పటికప్పుడు ఇలాగ అవతరిస్తాడని ప్రజలనుకునే వీరభోగ వసంతరాయుడే అప్పట్లో వస్తాడనుకున్న యుగపురుషుడై యుంటాడనిన్నీ 1856 నాటికి విద్యావంతులైన దేశీయులలోకూడా ఇలాటి నమ్మకం బాగా వ్యాపించి వున్నదనిన్నీ నెల్సన్ గారు వ్రాశారు.

బర్మా కొందిశీకులకు ఆర్థిక సహాయం

ఢిల్లీలో ప్రతినిధుల సమావేశం

సూరత్, మే 1:

వివిధ మనుజులసంఘపు శరణార్థి శాఖ ఆఫీసు వచ్చేవారం ప్రారంభంలో ఢిల్లీలో సమావేశమై బర్మా కొందిశీకుల ఆర్థిక సహాయం విషయమై ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తారని తెలుస్తున్నది.

రు 1000 ల ధరావతు

సింధి మాసపత్రికపై

కరాచీ, మే 1:

"ఐరిష్ స్వాతంత్ర్య కథలు" అనే గ్రంథంనుంచి కొన్ని భాగాలను ప్రచురించినందుకు సింధి మాసపత్రిక "రతన్" పై సింధు ప్రభుత్వం రు 1000 ల ధరావతును కోరింది. ఇది సింధి సారస్వత సంఘంవారి పత్రిక.

పంజాబు రాజకీయాలు

మహమ్మదీయేతర మంత్రుల విరమణ

లాహోర్, మే 1:

జిన్నాగారికి, పంజాబ్ ప్రధానమంత్రి మలిక్ ఖిజర్ హయాత్ ఖానుగారికి మధ్య ఇటీవల జరిగిన రాయబారాలపట్ల పంజాబ్ ప్రభుత్వంలోని ముగ్గురు మహమ్మదీయేతర మంత్రులు తమపై భరిని స్పష్టపరుస్తూ ఒక ప్రకటనచేశారు. ఈ ముగ్గురు మంత్రుల పేర్లు: సర్ ఛోటూరాం (రెవిన్యూమంత్రి); సర్ మనోహర్‌లాల్ (ఆర్థిక మంత్రి); సర్దార్ బలదేవ్ సింగ్ (అభివృద్ధిశాఖా మంత్రి).

ఈ ప్రకటనలోవున్న విశేషాలు ఇవి!

"ఏప్రిల్ 27-వ తేదీన జిన్నాగారు ప్రధానికి వ్రాసినలేఖలో, కొన్ని ప్రతిపాదనల విషయమై పంజాబులోని మహమ్మదీయేతర మంత్రుల అభిప్రాయాలు ఎలా వుంటాయో తెలుసుకోవాలని ఉద్దేశించారు.

ఈ పరిస్థితికి పూర్వరంగాన్ని గురించి ఇక్కడ తెలియజేస్తున్నాము. పంజాబులో ముస్లిం లీగ్ మంత్రివర్గాన్ని వేరే ముస్లిం లీగ్ మిశ్రమంత్రివర్గాన్ని గాని ఏర్పాటుచేయడానికి మా ఆక్షేపణలు ఏమిటో నిర్ధారణగా తెలుసుకోవలసిందని జిన్నాగారు ప్రధానిని కోరారు. రాజ్యాంగపరంగాగాని, నైతికంగాగాని, రాజకీయంగా గాని పంజాబులో ముస్లిం లీగ్ మంత్రివర్గం లేదా ముస్లిం లీగ్ మిశ్రమమంత్రివర్గం పనికిరాదనడానికి అనేకతరుణాలు వున్నవి. ఈ అంశాన్నిగురించి ఇతర తర్జనభర్జన లేకు జరపకుండా మా ప్రధాని వేసిన ప్రశ్నకు మాత్రం ఈ విధంగా సమాధానం ఇస్తున్నాము.

ముస్లింలీగ్ మంత్రివర్గంలో గాని, ముస్లింలీగ్ కలిసి మిశ్రమమంత్రివర్గంలో గాని కలవడమనే సమస్యనుగురించి మేము ఈ కిందిమరతులమీద వైతే ఆలోచించడానికి వీలుంటుంది. ఆ మరతులు ఇవి: 1. యావద్భారత దేశానికీ వర్తించే ఒక ఒడంబడిక ఫలితంగా ఇట్టి మంత్రివర్గం ఏర్పడినట్లయితే 2. యుద్ధం జరిగినంత కాలం పాకిస్థాన్ భావానికి స్వస్తి చెప్పినట్లయితే, 3. పాకిస్థాను విధానంలో ప్రయోజనం వున్నదో లేదో ఇతరులు ఆలోచించుకోడానికి వీలుగా, అందులోని రాజ్యాంగ ఆంతర్యాలను స్పష్టపరిచి, నైసర్గిక సరిహద్దులను, సరిహద్దుల నిర్ణయంలో అవలంబించే సూత్రాలను విశదీకరించినట్లయితే 4. విజయం చేకూరేవరకు యుద్ధకృషికి సర్వవిధాలా సహాయపడతామని బేషరతుగా లీగ్ స్పష్టంగా హామీఇచ్చినట్లయితే జిన్నాగారు చెప్పిన ఈ అంశాలను పంజాబ్ ప్రధాని వ్రాతమూలకంగా మాకు అందజేశారు.

1 ప్రస్తుత రాజ్యాంగంకింద మిశ్రమంత్రివర్గస్థాపన ఒక్క పంజాబ్ రాష్ట్రానికి మాత్రమే వర్తిస్తున్నది. అంచేత ఈ ప్రశ్న అసంబద్ధమైనదట. రెండు వర్గాలకు చెందినవారు లీగ్ మిశ్రమంత్రివర్గంలో చేరుతున్నారు. కాబట్టి యావద్భారత దేశానికి వర్తించే ఒడంబడికను లీగ్ చేసుకోజాలదు. 2. స్థానిక శాసనసభలలో రెండు పక్షాలవారు కలసినంతమాత్రాన ఈసమస్య లేకపోయేదికాదు. ఇది అఖిల భారత సమస్య. 3. యుద్ధకృషి విషయంలో లీగ్ వైఖరి ఇదివరకే స్పష్టపరచబడింది. ఈ సమస్యవిషయమై పంజాబుశాసనసభ స్థానిక వర్గాలవారితో చర్చింపవలసిన అగత్యం లేదు. అంచేత ప్రస్తుతసమస్యకు ఈ ప్రశ్నకు సంబంధం లేదు. మిశ్రమంత్రివర్గస్థాపన కేవలం రాష్ట్రానికు సంబంధించినదే.

రాజీ ఏర్పాటుచేసుకోవాలనే వాంఛ ఈ సంభాషణాలలో ఎక్కడా కనబడదు. ముస్లింలీగ్‌తో కలసి సాఫీగా పనిచేయడానికి కీలైన కొన్నిమరతులను మాత్రమే మేము సూచించాము. పాకిస్థాన్ స్వరూపవివరణ ఏమిటో తెలుసుకుందామని పంజాబులోని మహమ్మదీయేతరులు సైతం కుతూహలపడుతున్నారు. జిన్నా మాకు పంపిన వ్యాఖ్యానాలు ఎవరికీ సంతృప్తిని కలిగించజాలవు. పాకిస్థాన్ సమస్యలో అంతర్గతమైవున్న వివిధ అంశాలకు సమాధానం చెప్పకుండా జిన్నాగారు తప్పుకుంటున్నారని ఇందువల్ల తోచడం లేదు. పాకిస్థాను సమస్య అఖిల భారత సమస్య అని వాదిస్తూ పంజాబ్ అల్పసంఖ్యాక వర్గ ప్రతినిధులు వేసిన ప్రశ్నలకు సమాధానం యివ్వనిరాకరించడంయావద్భారత రాజకీయ పద్ధతులు అవలంబించిన ప్రాథమిక సూత్రాన్ని విస్మరించడమే అవుతుంది.

భారత దేశంలో ఏ ఒక భాగంలోని ప్రజలకు వర్తించే మార్పు విషయమై అఖిల భారత ఒడంబడికలు చేసుకోడానికి వీల్లేదన్నదే సూత్రం. యుద్ధకృషి పట్ల రాజకీయ పక్షంవారి వైఖరి ఏమిటో తెలుసుకోవడం ముఖ్యంగా పంజాబు రాష్ట్రంలో అతి ప్రధానమైన విషయం. పంజాబు రాష్ట్రం దాదాపు 10 లక్షల మంది సైనికులను ఇచ్చినదే ఇందుకు కారణం.

చరకాశ్రమం

92, సట్నంబజారు, :: గుంటూరు

సమ్మోహమైన గుణవంతము లైన నమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును.

* అన్నిచోట్ల ఏజంట్లు కావలయును. *

లక్షోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు1/12/- సం॥ర ఫలితం నెలలవారీ రు 2.

పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

ధాన్యం యంత్రములు

ధాన్యము డిబియ్యంచేతితో చేయు యంత్రములు తయారగుచున్నవి. దినమునకు 8 గంటలలో 16 బస్తాలు ధాన్యం విసరవచ్చును. విటమిన్ సిద్ధాంతమునకు మూలకందము. ఖరీదు రూ 225/- రూ 100/- అడ్వాన్సుతో ఆర్డరు యిచ్చిన తయారుచేయబడును.

శ్రీ కృష్ణాశ్రమము

(హరిజన పారిశ్రామిక పాఠశాల)

గుంటూరు.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులు చెట్టి,

షరాఫ్ మర్చంట్,

బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.

షరాపు లందరివద్ద దొరకును.

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిసల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము, చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

నేలమీద పనిచేయు వారిలో కొందరు



వీరే వైమానికులు

పనిచేయుటకు తోడ్పడువారు

భారత వైమానికదళములో నేలపనులు

పైన బొమ్మలో చూపబడినవారు, భారత వైమానికదళమునందు నేలమీద పనిచేయువారిలో కొందరు. ఈ పనులయందు యిండియాలోని యువకులు చేరవచ్చును. భారత వైమానికదళమున యే హోదాలో పనిచేయుచున్నను వారికి, మంచి జీతముతోపాటు, ఉచితంగా, నివాస వసతి, దుస్తులు, పుష్టికరమైన ఆహారము, వైద్యచికిత్స, ఆటలు, వైల్వే వారంట్లు, యింకా అనేకమైన యితర సౌకర్యాలు కన్సెషనులు యివ్వబడును. శీఘ్రంగా ప్రమోషను, జీతంలో హెచ్చింపు, పనిచేయువారి చురుకుదనము, కష్టపడి పనిచేయుమీద ఆధారపడి యుండును. నాయకత్వమునకు లక్షణములు, సమర్థత గలిగిన అందరికి, కమీషన్డు ర్యాంకులో చేరుటకు అవకాశముండును.

1 ఆర్మరర్లు:-తుపాకులు, మెషిన్‌గన్నులు, బాంబులు, ఇతర యుద్ధ సాధనములను, ఉపయోగించుట, మంచిస్థితిలో నుంచుట, వాటికి మరమ్మతులు చేయుట, పద్రపరచుట మొదలైన పనులన్నియు చేయవలసియుండును. విద్య: మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైనది గాని, ట్రేయినింగు పొందుకాలములో అంతా కలిసి నెలకు రు 60/-ల జీతము.

2 వెల్డర్లు:-ముఖ్యమైన వివిధ పనులకు ఉపయోగపడుదురు. నిపుణులుగా అయ్యేటట్లు వారికి ట్రేయినింగు యివ్వబడును. వెల్డింగు చేయవలసిన లోహము గురించి వాటి పనిముట్లను గురించి వారు పూర్తిగా నైపుణ్యము కలిగియుందురు. ట్రేయినింగు కాలములో అంతా కలిసి నెలకు రు 60/-ల జీతం. విద్య: మెట్రిక్యులేషన్ గాని దానికి సమానము గాని.

3 వైర్లెస్ ఆపరేటర్లు:-వీరు వైర్లెస్ పనిముట్లను వాడుచు, రేడియో పరికరములకు స్వల్పమైన మరమ్మతులు చేయవలెను. ఎక్యుములేటర్ చార్జింగు ప్లాంటులను నిర్వహించుటకు, విజువల్ సిగ్నలింగ్ పనిచేయుటకు భాగ్యత వహించియుందురు. విద్య: మెట్రిక్యులేషన్ గాని దానికి సమానము గాని. ట్రేయినింగు పొందుకాలములో అంతా కలిసి నెలకు రు 60/-ల జీతము.

4 సమాస్తాలు - జనరల్ డ్యూటీలు. పౌర జీవనమున మామూలుగా సమాస్తాలు చేయవలసిన పనులు వీరు నిర్వర్తింపవలసి యుండును. అయితే, వీరికి భారత వైమానిక దళమునకు సంబంధించిన కార్యవిధానము నేర్పబడును. విద్య: మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైనది గాని. ఆర్డీతు పొందు కాలమున, అంతా కలిసి నెలకు రు 65/-ల జీతము.

5 సర్వీసు పోలీస్‌మన్:-ఐ. ఏ. ఎఫ్. లో ముఖ్యమైన పనులు చేయవలసియుండును. సర్దుబాటైన ప్రవర్తన, యితరులను అదుపులో వుంచగల శక్తి యున్నవారే వీరికి తగుదురు ట్రేయినింగు కాలంలో అంతా కలిసి నెలకు రు 40/-ల జీతం. ట్రేయినింగు పొందిన పోలీసువారికి ప్రత్యేకజీతం యివ్వబడును. విద్య: 6-వ తరగతి దానికి సమానమైనది.

6 క్లరికల్ ట్రేయినింగు యిన్‌స్ట్రక్టర్లు:-వీరు గరిష్టప్రమాణము కలిగిన పొట్టకూటి కలిగియుండవలెను. కొప్ప కమాండింగు శక్తియుంది, మంచి శిక్షకులై యుండవలెను. ట్రేయినింగు కాలంలో అంతా కలిసి నెలకు రు 40/-ల జీతము. విద్య: ఆరవ తరగతి దానికి సమానమైనది.

వారు ఆకసమున విమానములలో యెగురుటకు తోడ్పడుదు. ఐ. ఏ. ఎఫ్.

keep them flying I.A.F

దిగువ తెలిపిన జాబితాలో యే రిక్రూటింగు ఆఫీసుకైనా వ్రాసికొనుడు:—

దక్షిణ పుయేరియా:

కుబ్బన్‌రోడ్, బెంగుళూరు.

పుదుప్పేట లైన్సు, మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.

అవనాషీరోడు, కోయంబత్తూరు.

మధురరోడ్, తిరుచినాపల్లి.

భారత్ బిల్డింగ్, వైల్వేస్టేషన్ రోడ్, తిరువేంద్రం.

"సోలాబ్ మేన్షన్" బందరురోడ్, బెజవాడ.

శ్రీ రామవర్మ క్లబ్ బిల్డింగ్సు, యెర్నాకులం.

బ్రహ్మాండమైనది

ఇండియాలో నాన్‌ఫెరస్ లోహములు, మిశ్రమలోహములు తయారుచేయు బ్రహ్మాండమైన సంస్థ!

ఇండియాలో తయారుచేయబడినవాటికంటె తదితరమైన సగము తయారైన నాన్ ఫెరస్ లోహములను దిగుమతిచేయుటకు ఏజంట్లను నియమించుచు ఇండియా గవర్నమెంటువారు యిటీవల ప్రకటించిన ప్రచురణనందర్భమున, మేము తయారు చేయగలుగు నాన్ ఫెరస్ లోహములను సంతోషపూర్వకముగా తెలియపరచుచున్నాము.

కడ్డీలు, బారులు: ఇత్తడి, దాదల్‌బ్రాస్, రెడ్‌బ్రాస్, డ్రాంగనీస్‌బ్రాంజి, రాగి, ఆర్సెనికల్ కాపర్, 3" యడామీబుబడరు రోలుచేసినవి, లాగినవి, కడ్డీలు నాలుగ్గా తయారు చేసినవి, యెలక్ట్రికల్‌బుషులు గుండ్రంగాను, నలుచదరంగాను, ఆరుమూలలుగాను, మువ్వంగా బస్ బారులు. అత్రింగ్‌స్ట్రిప్ పగ్గాలు. ముఖ్యమైన ప్రజావసరములకు గూర్చి తయారుచేయగల శక్తి గలదని మెంబువారు యివ్వని లేదు కనుక అట్టివాటి నిర్వహించుచున్నారు. ముఖ్యమైన ప్రజావసరము లందుగూడ చిల్లులు శక్తి కలిగి యున్నాము.

రేకులు: ఇత్తడి, రాగి, ఫాస్ఫర్‌బ్రాంజి, జింకు, తెలుపులు 40 ఎస్, దళ్లియు. జి, పరుసు.

తీగలు: ఇత్తడి, రాగి, ఫాస్ఫర్‌బ్రాంజి, జింకు, తేడియా యేరియల్ టి.సి.సి., టి.డి.సి. ఎనామిల్ 30 ఎస్.దళ్లియు.జి. పరుసు,

మిశ్రలోహములు: పిరంగిలోహం, ఫాస్ఫర్‌బ్రాంజి, రెడ్‌బ్రాంజి, హార్డ్ రెడ్, ఫాస్ఫర్‌కాపర్, ఫాస్ఫర్ టిన్, నుట్టలు పోత పోసినవి, సాలిడ్ మరియు హోల్డుడ్డీలు. జీనోర్డ్లు. పైపుమెటలు, యాంటీఫ్రిక్షన్ మెటల్సు.

రాగి అంచు ఇత్తడి ట్యూబింగులు: అధ్యాపనకు అనుగుణంగా వున్నవి. ప్రత్యేకముగా తయారు చేయబడుచున్నవి.

NON-FERROUS METALS AND ALLOYS BRAND

"K బ్రాండు" నాన్‌ఫెరస్ మరియు మిశ్రలోహములకు సంబంధించిన మీకు కావలసిన వివరములు సమస్త లోహములు, మిశ్రలోహములు, సరియైన పరిమాణములు, అదనపరచుటకు తయారు చేయబడినవి.

మీకు కావలసిన వివరములు తెలియుటకు, మీకు కావలసిన వాటికి ఆర్డరు నుంచుడి.

KAMANI METAL REFINERY & METAL INDUSTRIES, LTD.

(Incorporated in Jaipur)

Devkaran Nanjee Building, Elphinstone Circle, Fort, Bombay.

Factories & Offices:—Jaipur, Bombay, Calcutta, Lahore, Aligarh, Benares, Madras & Surat

కస్తూరిబా స్మారకనిధి

కృష్ణాజిల్లా కమిటీ

కస్తూరిబా స్మారకనిధి కృష్ణాజిల్లా కమిటీ కార్యదర్శి కె. ఎల్. నరసింహారావుగారి వ్రాయునవ్వాను: ఏప్రిలు 25 న బుధవారం పాలబూర్తిగారి అధ్యక్షతన 26 మంది సమావేశమైరి. చల్లపల్లి రాజా అధ్యక్షులు, జయంతిపురంరాజా, అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు, కాకరపర్తి భావనారాయణగారు, మక్కాళ్లరాజా, వుయ్యూరు కుమారరాజా ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. 26 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి. వీరిలో 12 మంది 9 తాలూకాలకు, 3 పట్టణాలకు నిర్వాహకులుగా ఎన్నుకొనిరి. శ్రీ డా॥ పి. ఎస్. చలపతిరావు (బెజవాడ), శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్య (నందిగామ తాలూకా), శ్రీ బులుసు నిత్యేశ్వరరావు (నడివాడ తాలూకా), శ్రీకంబూరు సుబ్బరాజు (కైకలూరు తాలూకా) శ్రీ ఈడుపుగంటి వీరరాఘవయ్య (బెజవాడ తాలూకా), శ్రీ కొల్లిపర సూర్యయ్యగారు (నన్నవరం తాలూకా), శ్రీ దళిశ సూర్యప్రకాశరావు (నూజివీడు తాలూకా), శ్రీ ఆర్. శేషయ్య (నందిగామ తాలూకా), శ్రీ వెల్లంకి బుట్టిబాబు (తిరువూరు తాలూకా), శ్రీ కందేటి సత్యనారాయణ (బెజవాడటౌన్), శ్రీ కరక్లా రామయ్య (నడివాడటౌన్), శ్రీ పి. లక్ష్మీపతిశాస్త్రి (బందరుటౌన్) చందాలు వసూలుచేసిన 7 రోజుల లోగా కోశాధికారికి పంపించాలి. ప్రయాణపు ఖర్చులకు ఈ సొమ్ములోంచి కర్చు పెట్టగూడదు. కోశాధికారి శ్రీ సి రాజగోపాలాచారి, బెజవాడ కార్యదర్శి శ్రీ కే. యల్ నరసింహారావు. శ్రీచల్లపల్లి రాజాగారు 15 వేలు, శ్రీ అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు 5 వేలు నిధికి విరాళం ఇచ్చారు.

కస్తూరిబాయి నిధికి, శారదానికేతనమునకు విరాళములు, సండితేస్సాయం

గుంటూరు, ఏప్రిల్ 30:

నిన్న సాయంకాలము కాంగ్రెసు ప్రచారములకు శ్రీ పుల్లాభొట్ల సీతారామయ్యశాస్త్రి, వారిసతీమణి అన్నపూర్ణాదేవి వారి వివాహ సందర్భమున శ్రీమతి కస్తూరిబాయి నిధికి రూ 25/-, శ్రీ శారదానికేతనమునకు రూ 25/- విరాళము లిచ్చారు.

మంత్రిప్రగడ సాంబశివరావుగారి అధ్యక్షత క్రింద, శ్రీ టి శివశంకరశాస్త్రి, వానిలాల సోమయాజులు, డా॥ మారేమండ రామారావు, టి శేషాద్రిశాస్త్రి, జంధ్యాల పాపయ్యశాస్త్రి, కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి, వానిలాల సోమయాజులగార్లకు "కవిసన్మానము" నకుగాను ఖద్దరు శాలువలు యివ్వబడెను.

పురాణపంపతులు వున్నవ లక్ష్మీనారాయణపంతులు, వున్నవ లక్ష్మీబాయమ్మ, వేటుకూరి జోగిరాజుగార్లు వధూవరులను దీవించారు.

కేల్కర్ రాజీనామా

పూనా, మే 1:

కస్తూరిబాయి స్మారక నిధి వసూళ్ల సంఘములో యస్ బి కేల్కర్ గారిని ఉపాధ్యక్షులలో ఒకరిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఉపాధ్యక్ష పదవి నుంచి కేల్కార్ గారు రాజీనామా ఇచ్చారు.

తమ రాజీనామాకు కేల్కర్ గారు ఈ క్రింది కారణాలను ప్రత్యేకప్రకటనద్వారా తెలియజేస్తున్నారు.

"కస్తూరిబాయి స్మారకనిధి వసూళ్లకు ఈ సంఘాన్ని ఏర్పాటుచేసినప్పుడు నేను హాజరుకాలేదు. నాకు తెలియకుండానే నన్ను ఆ సభ్యుడుగా ఎన్నుకోవడం జరిగింది. ఇది ఇలావుండగా, నా ఆరోగ్యం కూడా సరిగాలేదు నిధికి డబ్బువసూలు చేయడమంటే కష్టపడి పనిచేయవలసి వుంటుంది ప్రస్తుత ఆరోగ్యస్థితిలో నేను ఈ పనికి పూనుకోలేను. మహారాష్ట్ర హిందూమహాసభకు, హిందూరాష్ట్రనిధికి విరాళాలు వసూలుచేయాలని ఈ పరిస్థితిలో నేను కస్తూరిబాయి స్మారకనిధికి సహాయపడడం అసంభవం అనెను.

చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామిక సభ

నిడుబ్రోలు, ఏప్రిల్ 30:

ద్వితీయ చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల మహాజనసభ గోదావరి పుష్కర సందర్భమున రాజమండ్రిలో జూన్ నెలలో జరుపుటకు యేర్పాట్లు చేయుచున్నారు.

అగ్నిప్రమాదం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 27:

ఇచటికి సమీపమునున్న మారెళ్లగ్రామములో 21 వ తేదీ రాత్రి 12 గంటల వేళ సిద్ధంటుకుని సుమారు 25 యిండ్లు పరమగాముప్రతి అయినవి. సుమారు 50 కుటుంబములవారు నిలువ నీడలేక సంకటపడుచున్నారు. (స్వ వి.)

ధర్మవరం తాలూకా సమస్యలు

రాజకీయసభ తీర్మానాలు

ధర్మవరం, ఏప్రిల్ 29:

మొన్న యిచట కె సుబ్బరావుగారి యధ్యక్షతన జరిగిన ధర్మవరము తాలూకా ఆంధ్రమహాసభాసమావేశమున ఈ క్రింది తీర్మానములు గావింపబడెను.

దుర్భరమైన యీ కరువుపరిస్థితులలో నీ తాలూకాలో 5 గ్రామములు మాత్రమే 3 గ్రామసీమలలో చౌకధాన్యపు దుకాణములపెట్టి నీటికు సహాయము చేయుచుండునట్టియు, బొంబాయివారి పరముగా ప్రత్యేకగా కృషిచేయుచుండినట్టియు శ్రీ కేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులవారికి ఈ తాలూకావారు తమ కృతజ్ఞతాపూర్వక ధన్యవాదములర్పించుచున్నారు.

ఈ జిల్లాలో చేయూతద్వారా ఆనకట్ట కట్టించి భూనకోటద్వారా పుట్టపర్తిసమీపమున ఆనకట్ట కట్టించి ధర్మవరము తాలూకాలోని 10 గ్రామములకును, అనంతపురము తాలూకాలోని 10 గ్రామములు చెరువులకును నీరు వచ్చునట్లు చేసి 10 వేల యెకరముల భూమి తిరిగి సాగుకనకూలముగా చేయునట్లు ప్రభుత్వమువారిని గోరుచున్నారు.

పెనుగొండతాలూకా రొద్దమువద్ద పెన్నానది కొలువను త్రవ్వించి ధర్మవరము తాలూకా మట్టికోటల చెఱువు ద్వారా అప్పరాశెఱువు వరకు గల చెఱువులకు నీరు సప్లయి చేయించునట్లు ప్రభుత్వమువారి నీ సభవారు గోరుచున్నారు.

క్షామబాధ శాశ్వత నివారణమున నైయీ తాలూకాలో కుంటిమద్దిద్వారా నూలు వడికించి ఖద్దరుత్పత్తికేంద్రమును త్వరలో స్థాపించునట్లు బొంబాయి రాయలసీమ క్షామనివారణాధివారి నీ సభవారు కోరుచున్నారు.

అనంతపురముజిల్లాలో పారిశ్రామికముగాను, నీటిపారుదలకుగాను మైసూరు ప్రాంతమునుండి విద్యుచ్ఛక్తి కొనితావల సినదిగా నీ సభవారు తీర్మానించుచున్నారు.

5 వేలజనాభా కొక్కరుచొప్పునను తాలూకాలో 20 మందిని ప్రతినిధులుగా నెన్నుకొనదమైనది.

సహకారసంఘాల ద్వారా నూలుసప్లయి

చేనేతపారిశ్రామికుల విజ్ఞప్తి

తెనాలి, ఏప్రిల్ 28:

గుంటూరుజిల్లా చేనేతసహకారసంఘముల ప్రతినిధులు, చేనేతపారిశ్రామికుల సంయుక్తసమావేశము శ్రీ రావు వెంకట్రాయణంగారి అధ్యక్షతన జరిగెను.

నూలు, రంగులవ్యాపారము పూర్తిగా దొంగమార్కెట్టులో జరుగుచున్నదనుచు చేనేత పారిశ్రామికులకు కలుగుచున్న కష్టనష్టములనుగూర్చి చర్చించిరి. నూలు సరఫరా లేక వందలకొలది చేనేతపారిశ్రామికులు మగ్గములను కట్టిపెట్టినందులకు సభవారు ఆందోళనను ప్రకటించిరి. దొంగమార్కెట్టును అరికట్టి చేనేతపారిశ్రామికులకు నూలు, రంగులు నిర్ణీతపు ధరలకు అందుబాటు చేయించులకుగాను గుంటూరుజిల్లా, నూలుసరఫరా సహకారసంఘమును స్థాపించుటకు తీర్మానించి ఆ విషయమగు విజ్ఞప్తిని మద్రాసు సహకారసంఘముల రిజిస్ట్రారువారికి పంపుకొనిరి.

అవసరమైతే రిజిస్ట్రారుగారివద్దకు, ప్రభుత్వమువారివద్దకు రాయబారము పోవుటకు యీ దిగువవారిని ఏర్పాటు చేసిరి

శ్రీ దామర్ల రమాకాంతరావుగారు, శ్రీ రావు వెంకట్రాయణంగారు, ప్రగడ, కోటయ్య, ప్రగడ శాలవాను, అవ్వారు మైలారు, గుద్దంటి శేషయ్య, అచ్చుల ఘుసలయ్య, ఆకురాతి రంగనాయకులు, ఆకురాతి లక్ష్మయ్యగార్లు.

ప్రగడ కోటయ్యగారి అంత్యవందనములతో సభ జయప్రదముగా ముగిసెను.

బియ్యం ధరల కంట్రోలు ఫలితం

చీరాల, ఏప్రిలు 30:

గుంటూరుజిల్లా కలెక్టరుగారు వల్లను, బియ్యం ధరలు నిర్ణయించిన తర్వాత ఫాక్టరీ యజమానులు పొన్నూరులో సమావేశమై కంట్రోలు ధరలకు మించి ధాన్యము రైతులవద్ద కొనగూడదని తీర్మానించినారట. రైతులు ధాన్యం ధర బస్తా 1 కి రూ 12 తక్కువ ఉండకూడదనియు, అందుకు సర్కారు ఆందోళన చేయవలెననియు అంతవరకు తమ ధాన్యము అమ్మగూడదని నిర్ణయించుకొనిరట. ఈ పూటలో పాత ధాన్యము గాని బియ్యము గాని దొరకడము లేదు.

కీ. శే. బల్లేగల్లు నరసప్పగారు

ఆదవాని, ఏప్రిల్ 29

శ్రీయోగిలక్ష్మమ్మ దేవాలయ ధర్మకర్తలును వదాన్యులును అగు బల్లేకల్లు నరసప్పగారు తమ 70 వ సంవత్సరమున స్వర్గస్థులైరి. (స్వ వి.)

రసాయనపు ఎరువులు

చెన్నరాష్ట్రానికి సప్లయి యేర్పాటులు

ఢిల్లీసభ నిర్ణయం

మదరాసు, మే 2:

శ్రీ కొంతి రామమూర్తిగారు, మదరాసు ప్రభుత్వం ఆహ్వానించగా ఢిల్లీలో 29 వ తేదీన జరిగిన రసాయనపు ఎరువుల గూర్చిన సభకు హాజరయి చేయు మదరాసునకు మరలివచ్చిరి. ఆ సభలో ఇండియాకు మొత్తంపై కనీసం రూ 350,000 టన్నుల నైట్రజనను పెన్యూరు ప్రభుత్వమువారే తయారుచేసి, వ్యవసాయాభివృద్ధికై పంపకం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించబడెను. యిది తయారుచేయు ఫాక్టరీలు ఐదులేక ఆరు వివిధముఖ్యశాస్త్రీలందు నిష్ణాతులు లేక, కేంద్రప్రభుత్వం నిర్వహణం క్రింద ఒకేచోట నుండాలా అన్న విషయం చర్చించబడెను రాష్ట్రప్రతినిధులు నేరుగేరు ఫాక్టరీలుండాలనియే కోరిరి. కాని కేంద్రంలో ఒకే ఫాక్టరీ స్థాపించి దానిచో భాగం పంచుకొనుటకు సూచన ఆక్షేపణ లేవనిరి. ఈ ఫాక్టరీలు స్థాపించుటకు ముడిపదార్థాలు, నేల ఎక్కడ అనుకూలంగా నున్నాయో, యాత్రామార్గానికి ఏర్పాటు వీలగునటందో శీఘ్రాన్న చేయుటకు ఇంజనీరులనుండి నిపుణులను తెప్పించుటకు ఏకగ్రీవంగా అంగీకరించబడెను. ఆ నిపుణులు నివేదిక వచ్చినాక చర్చించి స్థిర నిర్ణయం జరుగును.

350000టు మించిన సరకు తయారుచేయుటకు ప్రయత్నాలు పారిశ్రామికులు తలపెట్టినచో యీ ప్రభుత్వ ఫాక్టరీల ప్రతిబంధక మేమియు నుండదు. ఈదేశంలో ఎంత రసాయన ఎరువుకైనా అవకాశముగలదు. ప్రభుత్వం ఫాక్టరీలనుండి తయారయేది ముందుగ ఆహారపంటలు కొనంగబడును.

ఇదివరకు ఇండియాకు దిగుమతియగు ఎరువులలో సంగం చన్నరాష్ట్రమునందే ఖర్చగుచున్నది. ఇపుడు క్రొత్తగ స్థాపించబోవు ఫాక్టరీ మాచిఖండు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము ప్రాంతాల స్థాపించబడును. దక్షిణభాగాలకు తిరువాంకూరునుండి మన్య ప్రాంతాలకు మైసూరునుండి అమోనియా సల్ఫేటు తెప్పించబడును.

మదరాసు ధరలు

మదరాసు, మే నెల 2:—

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినపప్పు డిటో ఆఫీసువెల 72-0-0: 73-0-0 వేరుపెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి ఇక్కురకం 160-0-0 ఎక్సుపెల్లర్ పేర్సటాక్సుతోవహా 166-0-0 టు 167-0-0 పెంకాయ నూనె 38 పౌనుగండబ్బా 1 కి 17-0-9 కొబ్బరికాయలు (ఏలేశ్వరం రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 11 వ రకం 201-0-0:

చక్కెర: కాన్పూడు 48-3-3. 49-8-3.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిచీలలు 1" రు. 1-4-0: 2" నుండి 3" పౌను 1 కి 1-0-0 3" నుండి 6" పౌను 1-0-0: ఇనుము కొయ్యి మర చీలలు షిరింగు 1 కి 2-12-0: 4-8-0 చేతి పంపులు నెం.2 34-0-0 ఇంగ్లీషు. చేతిపంపులు ఇండియను రకము 26-0-0: గొట్టపుతూలు పంపులు 1¼" 1½" 12-0-0. కుళాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0. కుళాయిల ఇత్తడిమూతలు ¾" 2-12-0 యం. యస్. ఉక్కు చదరపు పలెలు (హాండ్రెడ్ వెయిటు) 18-0-0. 60-0-0: ఉక్కు యిరుసు కడ్డీలు 60-0-0. ఎం. ఎస్. రౌండు రేకులు ¾" 25-0-0. ¾" 20 నుండి 25 ½" 17నుండి25: ఉక్కు రేకులు 4" × 2" × 2" 13 రేకులకట్ట 50-0-0: పలాయిరేకు 26 బి. డబ్ల్యు. జి. 60-0-0. 24 బి. డబ్ల్యు. జి. 45-0-0. 22 బి. డబ్ల్యు. జి. 55-0-0: మ లాడు తీగెలు 16 నుండి 18 వరకు 200-0-0. పలాడు తీగెలు 20 నుండి 22 వరకు 300-0-0. 350-0-0: యం. యస్. ఆడ్డగడియములు మరలు 1 పౌ ¾" 1-4-0. ½" పైగ 1-0-0: ఇత్తడి గుండ్రని కడ్డీలు ¾" నుండి ¾" 2-13-0 యల్. బి. ¾" పైగ 2-14-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే నెల 2:—

న్యూయార్కు ప్రత్తి: మే 21.06/21.06 జూలై 20 54/20 54: అక్టోబరు 19.80 19 80 డిసెంబరు 19.57/19.57 జనవరి 19 49/19 49 మార్చి 19.34 / 19.35 మిడ్లింగ్ హోలు 21.51

జూలై	(గరిష్టధర)	20 60
	(కనిష్టధర)	20 52

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20 60
నేటి ముగింపు వెల	20 54

మదరాసు రేడియో

3-5-1944 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥5-30 షేక్ అదాదుసాహెబు(నాగస్వరం) మ॥ 1-0 యం. షణ్ముగసుందరం, 1-40. 3-0 రికార్డులు. 2-10 ఏ. వి. వెంకటస్వామి నాయుడు. 2-30; రా॥ 7-10 కే; దక్షిణామూర్తి దీక్షితర్. రా॥ 7-45 నవీన చికిత్సా విధానం, (తెలుగు ప్రసంగం)8-0 చూచామణి రా॥ 10-0 ఏ. నారాయణయ్యరు (గోబువాద్యం)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 ప్రదాసి (తెలుగు నాటకం) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

స్థానిక వార్తలు

శ్రీ కొంతి రామమూర్తిగారు

మదరాసు, మే 2:

శ్రీ కొంతి రామమూర్తిగారు నేడు మదరాసువచ్చి నేడు రాత్రి ఉదకమండలం పోవుదురు.

శ్రీ వల్లభనేని రామబ్రహ్మంగారు

గుంటూరు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ వల్లభనేని రామబ్రహ్మంగారు పెరోలు కాలం ముగిసినందున ఇటీవల జిలులు చేరి తంబాపురం జైలులోనున్నారు.

పౌరరక్షణ సంఘ సభ్యత్వం

మదరాసు, మే 2:

స్టేటు కౌన్సిలు సభ్యుడు గౌ॥ తి బి యం. సి. టి. యం. శిదంబరం చెట్టిగారిని మదరాసు ప్రభుత్వమువారు పౌరరక్షణ సంఘ సభ్యుడుగా నియమించారు.

కుట్రపువానికి శిక్ష

మిలిటరి రుసుములను తనవద్దనుంచుకొనియున్న నేరమునకై రాధాకృష్ణ సింగు అను 25 యేండ్ల కుట్రపువానికి యీ దరం రాజధాని అయిదవ మేజస్ట్రేటు శ్రీ యం. కుమరయ్యగారు 4 నెలల కఠినశిక్ష విధించారు.

23 డిటినియ్యాల విడుదల

మదరాసు, మే 2:

మదరాసు ప్రభుత్వమువారు ఏప్రిలు 22 తరువాత 23 మంది డిటినియ్యాలను తంజాపూరు జైలునుండి విడుదల చేసిరి:— వారిలో శ్రీ కాపు సుబ్బరావు, కోలవెన్ను రామకోటీశ్వరరావు, మోటూరు సత్యనారాయణ, జాస్తి బసవపున్నయ్య, ఎం. కె. తిమ్మయ్య, చిన్నమశెట్టి, బిందుమాధవరావు, టి. బి. కేశవరావు గార్లు గలరు.

ఇంకను సుమారు 300 మంది డిటినియ్యాలు జైలులో నున్నారు.

మిలిటరీ లారీలక్రింద చావులు

మదరాసు, మే 2:

మాధవన్నాయరు అను (25) నాభరు శనివారము నాడు మధురపోయలువందు సైకిలుపై పోతూవుండగ ఒక మిలిటరీ లారీ ఎదురుగ వచ్చి కుమ్మివేయుటచే మరణించెను.

మణి (40) అనువాడు రెడుహిల్సు గ్రామంవద్ద పశువులు మేపుకొనుచుండగ మిలిటరీలారీక్రింద పడి, గాయపడి జనరలు ఆస్పత్రిలో చేర్చబడెను. శనివారం చనిపోయెను. పంచాయతీ తీర్పువారు మిలిటరీ లారీలే చావుకి కారణమని చెప్పబడెను

బెంగాల్ ఆర్థికసభ

2-వ రోజే తరువాయి

బి. ఎన్. మిశ్రాగారు తమ అధ్యక్షోపన్యాసములో నిట్లు చెప్పిరి:—

ఈ దేశప్రజల జీవితప్రమాణమును వృద్ధిచేయు టక్కెవపరము. 15 సంవత్సరములలో ప్రజల జీవితప్రమాణమును 100 కి 100 శాతము హెచ్చించు ఉద్దేశ్యమును మనము నందిడుకొని భారత పారిశ్రామికులు తమ స్థానమును తయారుచేసిరి. ఈ ఉద్దేశ్యమును సాధించుటకు భారతదేశములో తగినంత మంది మనుష్యులు, భూమి, సాధనసంపత్తి కలవు. ఈ ఉద్దేశ్యమును సాధించు దృఢసంకల్పము, జాతీయ ప్రభుత్వము మనకు లేకున్నవి ఇట్టి దృఢసంకల్పము కలుగగానే, ప్రజాక్షేమమే పరమోద్దేశ్యముగా నెంచు ప్రభుత్వ సాయకల్పము క్రింద మనము మన సంపదనంతటిని సమీకరించుకొనగానే గమ్యస్థానము చేరుటకు మనము శీఘ్రగమనమున ముందుకు వెళ్ళవలెను.

బొంబాయి ప్లాను వ్యవసాయుల క్షేమమును పరిగణిస్తే పక్షపోయెను విమర్శలకు ప్రత్యుత్తర మొసంగుచు దీర్ఘాగారిటివి: ప్లానును తగురుచేసినవారు వ్యవసాయమును మరచిపోలేదు. వ్యవసాయమునకును పరిశ్రమలకును సమత్వము కలుగుపద్ధతిని ప్రణాళిక నిర్మాతలు సూచించిరి. ఒక్క ఆహారముతప్ప తక్కిన అన్నివస్తువులు ఏదో ఒక రూపమున పరిశ్రమలద్వారా ఉత్పత్తి కావలసియున్నది. వ్యవసాయము వృద్ధి కావలెననియే మేము వాంఛించుచున్నాము. ఐనను వ్యవసాయుల జీవిత ప్రమాణమును హెచ్చించుటకు గాను సాధ్యమైనంతమందిని వ్యవసాయమునుండి పరిశ్రమలలోని కాకర్షింప గోరుచున్నాము. మన జీవితప్రమాణమును హెచ్చించుట కవసరమగు యితర వస్తువులను తయారు చేయుటకై తగినంత మంది మనుష్యులను మరము విడుదలచేయవలెను. అప్పుడే పాశ్చాత్యదేశ ప్రజల జీవితప్రమాణము హెచ్చినట్లు మన జీవిత ప్రమాణమునూడ హెచ్చ వీలగును.

దేశమునకు ఫెడరల్ ప్రభుత్వ ముండవలెనా లేక యూనిటరీ ప్రభుత్వ ముండవలెనా యను విషయమై ప్రస్తావించుచు ఏ ఒక్క ప్రభుత్వ విధానమునకును ప్రణాళికా నిర్మాతలు కట్టుబడి యుండలేదనియు, దేశమునకు అన్నివిధముల ఏ ప్రభుత్వము తగియుండునో ఆట్టిప్రభుత్వమే యుండవలెననియు, రాష్ట్రీయ సరిహద్దులను మనము పూర్తిగా మరచి పోవలెననియు, సమీపయాన సాధనముల మూలకముగా పెలుపలి ప్రపంచమునకు మనము చాల చేరువ యైతిమనియు బిర్లాగారనిరి. అ. ప్రె.

అభ్రకం పరిశ్రమ

ఢిల్లీ, మే 1:

ఆంధ్రదేశం పరిశ్రమ అభివృద్ధిగూర్చి కొచదర్శలో 28 వ తేదీన జరిగిన సభలో పైప్రాయి సంఘ సభ్యులను డా॥ అంబేద్కరుగారును, వీరోరు ప్రభుత్వం, ఆంధ్రక వర్తకుల ప్రతినిధులను సభచేసి నిర్ణయించిరి.

ఆంధ్రదేశం పరిశ్రమకు సంబంధించిన సమస్యలన్నీ విచారించి నివేదించుటకు ఒక సంఘాన్ని ప్రభుత్వమువారు నియమించదలచియు అందు 10 మంది సభ్యులుండదలచియు మదరాసు రాజధానిలోనుండి యీరోరు ప్రతినిధులు వీరోరు ప్రతినిధులు తక్కిన వారిలోనుండి డా॥ అంబేద్కరుగారు తెలిపిరి. 1940 సం॥ మైకాకరంలోని అల్లరు సవరించబడునని తెలిపిరి.

అ. ప్రె.

ఖైబరిలో జర్మన్ యుద్ధఖైదుల మార్పు

వాషింగ్టన్, మే 2:

జబ్బుగా, గాయాలు తగిలివున్న యుద్ధఖైదీల మార్పులు, మునపు జరిగినవని గాక మరొక్క జరుగనున్నవని అమెరికా నిబేధాంగ కార్యాలయం ప్రకటిస్తున్నది. బార్సెలోనా (స్పెయిను) లో యీమార్పు జరుగునుండి.

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.



DENTOXYL TOOTH PASTE

SOLD AT ALL CHEMISTS

THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 బొంబాయి. పో. బా. 1212 మద్రాసు.

బ్యూబు 1-కి డు 1/-వంతున అన్నిస్టోర్లలో దొరకును.

మూత్రవ్యాధి

ఒకరోగి నిజమైన కథ

"అయ్యా, నేను డాక్టరును చూచిన రెండేండ్ల క్రితం నరకు చాలకాలం అమితబాధపడ్డాను. దాహం, కాళ్లతీపు, అలసట, నిస్సత్తువ యివి నా లక్షణాలు. ఒక డాక్టరు యిచ్చిన యిన్సులైన్ మందువల్ల ప్రయోజనం లేకపోయింది. డయాబెలిన్ సరించి న్యూజిలాండ్ రేడియోలో నేను వింటనే ఆ మందు తెప్పించాను.

మొదటివారం గడచిన తరువాత కొంచెం గుణం కనబడ్డది. డయాబెలిన్ వల్ల యిప్పుడు మంచి ఆరోగ్యం చేకూరింది ప్రతిరోజు చేస్తూన్న మూత్రపరీక్షలో చక్కెర జాడే కనబడటం లేదు "(సం.) ఎఫ్. మిచెల్.

రోజూ మూడు యిబ్బందులతో అనేక శాబులు వస్తున్నవి. ఒకబుడ్డి వాడితే మాయంకండి. దాని మహత్తుకు ఆశ్చర్యపోతారు. ప్రతి పెద్దమందుల దుకాణంలోను కెమిస్టువద్దకు పోయకుతుంది. బుడ్డి వెల రు 5/-లు. లేదా దిగువ అడ్రెసుకు వ్రాసి వీ. పి. పి. గా తెప్పించుకోండి. పోస్టేజి ఉచితము.

DIAMELIN, P. B. No. 55, Delhi.

(కోరినవారికి పూర్తి వివరాలు పంపుతాము)

సోల్ యేజంట్లు:

అప్పా అండ్ కో.,

చైనాబజారు, మద్రాసు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఈ రైల్వేతోపాటు ప్రస్తుతము నిర్వహింపబడుచున్న రోడ్ సర్వీసులు విస్తరింపబడును. కాబట్టి యీ రైల్వే సర్వీసు గల యేరియాలలోని రోడ్ ఆపరేటర్లు, ప్రయాణీకులను సామానులను తీసికొనిపోవుటకు లైసెన్సుపొంది బస్సులు, సామానుల లారీలువున్నవారు, మద్రాసులోని, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, చీఫ్ కమర్షియల్ మేనేజరుగారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపగోరుచున్నాము.

గ్యారంటీ చికిత్స

రెడ్డి అండ్ కో.,

గోపాలపురం. తూ॥ గోదావరి.

ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్సు

కై. ఎం. ఐ. ఏ. శిల్డింగ్సు,

నెం. 9, ఆర్మీనియాన్ వీధి. జి. టి. మద్రాసు.

4-5-1944 సా॥ 4-30 గంటలకు చేంబర్ ఆవరణలో బట్టలవర్తకుల సమావేశము జరుగును. కాన బట్టలవర్తకులు దయచేసి కలవారు తెల్లటి సదరు సమావేశమునకు విచ్చేయ కోరుచున్నాము.

టి. వి. యతిరాజులు శెట్టి, బి.ఏ.,

గౌ॥ కార్యదర్శి.



మలేరిడాల్

ఇది మలేరియా జ్వరము, తలనొప్పి, నాడీ వ్యాధులను తక్షణమే పోగొట్టును.

జంబు అండ్ కో

మదరాసు.

మద్రాసు, ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారి నోటిఫికేషన్

I

మద్రాసు రాష్ట్రములోకి దిగుమతిచేసిన యిండియన్ మిల్లు నూలుగుడ్డల రిటరన్సుగురించి లోగడ ప్రకటించిన ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారి నోటిఫికేషనుసందర్భమున మద్రాసురాష్ట్రములోని వస్త్రముల డీలర్లు గూడ నన్నంతకి దిగువ తెలిపిన మార్పులను గమనింపవలెను.

(1) స్టేటుమెంటులో లెఖ్ఖలు 1940 ఏప్రిల్ 1 వ తేదీ మొదలు 1942 మార్చి 31 వ తేదీవరకు కాలండ, 1940, 1941, 1942 క్యాలెండరు సంవత్సరములకు తెలియపరచవలెను.

(2) పైన తెలిపిన నోటిఫికేషనులోని టాబ్యులర్ స్టేటుమెంటులో 2 మొదలు 6 వరకుగల కాలములు, గజాలు చూపిన చిల్లరగా అమ్మబడు గుడ్డకును, 8 మొదలు 11 వరకుగల కాలములు చిల్లరగుడ్డల అయిటములకు అనగా; ధోవతులు చీరలు కాకుండయున్నూ, గజాలు చూపిన చిల్లరగా అమ్మకుండయున్నూ వున్న గుడ్డలకు సంబంధించియున్నవి.

(3) 7 వ కాలములోని హెడ్డింగులో "ఇతరరకాలు అనగా, ధోవతులు చీరలు కాకుండానూ, చారలగజాలుగా అమ్మనట్టి గుడ్డలు" అను మాటలు తీసివేయవలెను.

(4) "రిమార్కులు" అను మరియొక కాలము చేర్చుకొనవలెను.

(5) నోటిఫికేషనులో వివరించినట్లుగా, ప్రతి మాన్యుఫాక్చరింగు సెంటరుకు ప్రతి క్యాలెండరు సంవత్సరమునకు ప్రత్యేకముగా స్టేటుమెంట్లు దాఖలు చేయవలెను.

(6) స్టేటుమెంటులో రిమార్కులకాలమునందు; 1 కాలములోని మిల్లునుండి సరాసరి కొన్నగుడ్డల మొత్తములు ప్రతి డీలరు పద్దనుండి (పేరు, అడ్రసు తెలుపవలెను) కొన్నగుడ్డల మొత్తములు విపరముగా తెలియజేయవలెను.

(7) నోటిఫికేషనులోని 3 వ నోటు దిగువ విధముగా మార్చుకొనవలెను.

"బొంబాయిరాష్ట్రము తప్ప, యితర ప్రతిరాష్ట్రము, లేదా ప్రతిసంస్థానములోని మిల్లులకు స్టేటుమెంట్లు విడివిడిగా పంపవలెను. బొంబాయిరాష్ట్రమునకు, "అహమ్మదాబాదు మిల్సు" బాంబే బిలండ్‌లోని మిల్లులు, "బొంబాయిరాష్ట్రములోని యితర మిల్లులు"కు ప్రత్యేకముగా మూడు స్టేటుమెంట్లు పంపవలెను.

II

1938, 1940, 1941, 1942 క్యాలెండరు సంవత్సరములలో యీరాష్ట్రము వెలుపలనుండి, మిల్లులో తయారైన ప్రత్తినూలు దేమాత్రమైనను దిగుమతి చేసియున్న మద్రాసురాష్ట్రములోని ప్రతి నూలువర్తకుడు 1944 మే 7 వ తేదీలోపుగా దిగువ తెలిపిన ఫారములో స్టేటుమెంటు పంపుకొనవలెను.

మద్రాసురాష్ట్రములోని దిగుమతిచేసిన ఇండియన్ మిల్లు ప్రత్తినూలుయొక్క స్టేటుమెంటు

డీలరు పేరు, అడ్రెసు

మిల్లు పేరు.	కౌంట్లు.									రిమార్కులు.
	10s	20s	30s	40s	60s	80s	100s	120s	వగైరా.	
	పౌ॥	పౌ॥	పౌ॥	పౌ॥	పౌ॥	పౌ॥	పౌ॥	పౌ॥		
1.										
2.										
వగైరా										

నోట్సు: 1. ఈరాష్ట్రములవలుపల మిల్లులు లేదా డీలర్లనుండి సరాసరిగాని లేక అట్టి మిల్లులు, డీలర్లయొక్క లోకల్ రిప్రజంటేటివులనుండిగాని, కప్లయిలుపొందిన డీలర్లుమాత్రమే యీస్టేటుమెంట్లు పంపవలెను.

2. ఇండియాలో మిల్లులయందు తయారైన నూలుమాత్రమే యీస్టేటుమెంట్లలో చేర్చవలెను. ఇతర దేశములనుండి దిగుమతిచేసిన నూలు మినహాయించవలెను.

3. } గుడ్డల నోటిఫికేషన్‌లో
4. } మాదిరిగానే.
5 *

ఎస్. వె. కటేశ్వరన్,

ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరు.